



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 341 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 15 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :341 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 15 AUGUST 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# జగన్ అడ్డాపై టీడీపీ జెండా

## 30 ఏళ్ల తర్వాత పులివెందులలో చరిత్ర

- పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాభవం
- టీడీపీ అభ్యర్థి లతారెడ్డికి 6,735 ఓట్లు
- వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డికి కేవలం 685 ఓట్లు



ఒంటిమిట్టలో కూడా వైసీపీకి ఘోర పరాభవం... టీడీపీ ఘన విజయం

వైసీపీ అభ్యర్థిపై టీడీపీ 6,267 ఓట్లతో ఘన విజయం

టీడీపీ అభ్యర్థి కృష్ణారెడ్డికి 12,780 ఓట్లు

వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,513 ఓట్లు


వివరాలు 2లో..



కడప జిల్లాలో జరిగిన రెండు జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. ఇప్పటికే పులివెందులలో తిరుగులేని విజయం సాధించి చరిత్ర సృష్టించిన టీడీపీ... ఒంటిమిట్ట జడ్పీటీసీని కూడా కైవసం చేసుకుంది. ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి 12,780 ఓట్లు రాగా... వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,513 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి కృష్ణారెడ్డి వైసీపీ అభ్యర్థిపై 6,267 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. వైసీపీ అధినేత జగన్ గడ్డపై రెండు జడ్పీటీసీలను స్వీప్ చేయడంతో టీడీపీ శ్రేణులు ఆనందంలో మునిగిపోయాయి. పులివెందులలో వైసీపీకి డిపాజిట్ కూడా దక్కకపోవడం గమనార్హం.

# రాష్ట్ర ఆదాయం పెంచాలి.. పన్ను ఎగవేతకు ఏఐతో చెక్

- ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8% ఆదాయ వృద్ధి లక్ష్యం
- కాంట్రాక్టర్లు రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ కొనేలా చర్యలు
- మద్యం ఆదాయం కన్నా ప్రజారోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యం
- ఎర్రచందనం విక్రయాలతో రూ.1,500 కోట్ల ఆదాయంపై అంచనా
- భూముల విలువలు మార్కెట్‌కు అనుగుణంగానే ఉండాలని స్పష్టం



పెన్ పవర్ డెస్క్:గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆదాయంలో 8 శాతం వృద్ధి నమోదు కానుందనే అంచనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఆదాయార్జనలో మరింత శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర నిధులు, టాక్స్ డెవల్యూషన్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఏపీ టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పన్ను వసూళ్లను పర్యవేక్షించాలని, సేవల రంగం ద్వారా ఎక్కువ పన్ను ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని

వివరాలు 2లో..

గెలిచామని మీరు అనుకుంటున్నారు..

## ప్రజలు అనుకోవడం లేదు

- ఓటర్లను పోలింగ్ బూత్ లలోకి పోనివ్వలేదన్న అవినాశ్ రెడ్డి
- అసలైన ఓటర్లు ఓటు వేయలేదని వ్యాఖ్య
- వైసీపీ కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్న అవినాశ్ రెడ్డి



పెన్ పవర్ డెస్క్:పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో వైసీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి మాట్లాడుతూ తీవ్ర విమర్శలు గుప్పించారు. నిజమైన ఓటర్లను అసలు పోలింగ్ బూత్ లలోకి పోనివ్వలేదని ఆయన అన్నారు. దీన్ని ఎవరైనా ఎలక్షన్ అంటారా? అని మండిపడ్డారు. ఎన్నికలలో గెలిచామని మీరు అనుకుంటున్నారే కానీ... ప్రజలు

వివరాలు 2లో..



## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ

- పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల గెలుపు
- 30 ఏళ్ల తర్వాత ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారన్న లోకేశ్
- తిరోగమనాన్ని కాదని, పురోగతిని ఎంచుకున్నారన్న టీడీపీ నేత
- విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు
- భారీగా తరలివచ్చి మద్దతిచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

పెన్ పవర్ డెస్క్:కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జడ్పీ టీసీ ఉప ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందులలో తొలిసారిగా నిజమైన ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని,

వివరాలు 2లో..

## అసలైన ప్రజా తీర్పు అంటే ఇదే!

- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం
- గెలుపొందిన లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్
- ఇదే అసలైన ప్రజా తీర్పు అని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయని వ్యాఖ్య
- గతంలో దాడులు, బెదిరింపులతో నామినేషన్లు వేయనీయలేదని ఆరోపణ
- 30 ఏళ్ల తర్వాత పులివెందులలో స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం కలిగిందన్న పవన్
- ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, పోలీసులకు ధన్యవాదాలు

పెన్ పవర్ డెస్క్:కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట మండలాల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కచ్చితంగా ప్రజాస్వామ్య విజయమని, ఎన్నో ఏళ్ల తర్వాత ఈ ప్రాంత ప్రజలు తమకు నచ్చిన వారికి

వివరాలు 2లో..




## హైకోర్టులో వైసీపీకి షాక్.. రీపోలింగ్ పై ఎన్నికల కమిషన్ దే తుది నిర్ణయమన్న హైకోర్టు



- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు రీపోలింగ్ నిర్వహించాలంటూ వైసీపీ పిటిషన్
- పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు
- ఎలక్షన్ కమిషన్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

వివరాలు 2లో..

## జమ్ము కశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్... 38 మంది మృతి



- జమ్ముకశ్మీర్ జలప్రళయంలో మరింత పెరిగిన మృతుల సంఖ్య... 38 మృతదేహాల వెలికితీత
- జమ్మూ కశ్మీర్ కిష్ట్‌వార్ జిల్లాలో కుండపోత వర్షంతో భారీ వరద
- ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది సహా 38 మంది దుర్మరణం
- వంద మందికి పైగా గాయాలు, కొనసాగుతున్న సహాయక చర్యలు
- తాత్కాలికంగా నిలిచిపోయిన ప్రసిద్ధ మచైల్ మాతా యాత్ర
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

వివరాలు 2లో..

## ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

- 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- భారత రక్షణ చరిత్రలో ఆపరేషన్ సిందూర్ ఒక మైలురాయి
- సరిహద్దు ఆవల ఉగ్రవాద స్థావరాలను మన బలగాలు ధ్వంసం చేశాయి
- పహల్గామ్ దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం
- మేం కయ్యానికి కాలుదువ్వం, కానీ ప్రతీకారానికి వెనుకాడం
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ సత్తాకు ఇది నిదర్శనం
- పర్యావరణ పరిరక్షణపై ప్రతిఒక్కరూ దృష్టి పెట్టాలని సూచన

వివరాలు 2లో..



## చాలా పార్టీల్లో చంద్రబాబుకు బ్రోకర్లు ఉన్నారు




- పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు, లోకేశ్ చెరబట్టారన్న పేర్ని నాని
- కలెక్టర్ ఎదుటే టీడీపీ దొంగ ఓట్లు వేసిందని ఆరోపణ
- ఉప ఎన్నిక విజయంతో చంద్రబాబు సాధించింది ఏమిటని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని తండ్రీకొడుకులు చంద్రబాబు, నారా లోకేశ్ చెరబట్టారని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని దుయ్యబట్టారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఉప ఎన్నిక జరిపారని అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్

వివరాలు 2లో..

## భారతదేశమే టార్గెట్...

### 'రాకెట్ ఫోర్స్' ఏర్పాటు చేసిన పాకిస్థాన్

- పాకిస్థాన్‌లో కొత్తగా రాకెట్ ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం
- భారత్‌ను లక్ష్యంగా చేసుకునే ఈ దళాన్ని స్థాపిస్తున్నట్టు వెల్లడి
- అధికారికంగా ప్రకటించిన ప్రధాని షెహబాజ్ షరీఫ్
- సింధూ జలాల విషయంలో భారత్‌కు తీవ్ర హెచ్చరికలు
- పాక్ ఆర్మీ చీఫ్ నుంచి అణు యుద్ధ బెదిరింపు వ్యాఖ్యలు
- మోదీకి వ్యతిరేకంగా ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు



పెన్ పవర్ డెస్క్:భారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా, ప్రత్యేకంగా 'రాకెట్ ఫోర్స్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. బుధవారం రాత్రి ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ నిర్ణయం ఇరు దేశాల

వివరాలు 2లో..

## ఏపీలో రాగల 24 గంటల్లో పలు జిల్లాలకు 'ఫ్లాష్ ఫ్లడ్' ముప్పు



- బంగాళాఖాతంలో అల్పపీడనంతో కోస్తాంధ్రలో కుండపోత వర్షాలు
- కోస్తా, యానాంకు ఆకస్మిక వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ హెచ్చరిక
- ప్రకాశం బ్యారేజీకి 4 లక్షల క్యూసెక్కుల ప్రవాహం.. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచన
- వివిధ పోర్టులలో ప్రమాద సూచికలు.. అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తం

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## ఇన్సులినంటే భయమేల?

***సమస్య: మా అమ్మకు 72 ఏళ్లు. పదేళ్లుగా మధుమేహం ఉంది. ఇటీవల రక్త పరీక్ష చేస్తే గ్లూకోజు చాలా ఎక్కువగా ఉంది. హెచ్‌బీఏ1సీ 14 ఉన్నట్టు తేలింది. డాక్టర్ ఇన్సులిన్ తీసుకోవాలని సూచించారు. కానీ ఇంజెక్షన్ అంటే బాగా భయపడుతోంది. దీన్ని పోగొట్టేదెలా? ఒకవేళ ఇంజెక్షన్‌కు అంగీకరిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?***

సలహా: ఎలాగోలా మీ అమ్మగారిని ఒప్పించటమే శ్రేయస్కరం. మాత్రలతో ఫలితం కనిపించకపోవటం వల్లనే డాక్టర్ ఇన్సులిన్ సూచించి ఉంటారు. గ్లూకోజు నియంత్రణకు ఇదే మంచి మార్గం. లేకపోతే గుండె, కళ్లు, కిడ్నీల వంటి కీలక అవయవాలు దెబ్బతినే ప్రమాదముంది. మధుమేహానికి వాడే గ్లిఫ్లోజైన్, గ్లిప్టిన్, గ్లుటైడ్ల వంటి మందులు పరోక్షంగా రక్తంలో గ్లూకోజు తగ్గేలా చేస్తాయి. ప్రత్యక్షంగా తగ్గించేది ఇన్సులిన్ ఒక్కటే. మధుమేహ మందులన్నీ క్లోమగ్రంథి నుంచి ఇన్సులిన్ వేగంగా విడుదలయ్యేలా చేయటం లేదా ఇన్సులిన్‌కు కణాలు స్పందించే స్వభావాన్ని పెంచటం ద్వారా గ్లూకోజు తగ్గటానికి తోడ్పడతాయి. అదే నేరుగా ఇన్సులిన్ తీసుకుంటే ఎక్కువ ఫలితం కనిపిస్తుంది కదా. ఇది కణాల చుట్టూరా ఉండే ద్రవంలో కలిసి నేరుగా ప్రభావం చూపుతుంది. కాకపోతే దీన్ని ఇంజెక్షన్ రూపంలో తీసుకోవాల్సి రావటమే సమస్య. రోజుకు రెండు సార్లయినా తీసుకోవాల్సి ఉంటుంది. దీనికే చాలామంది భయపడుతుంటారు. సూది గుచ్చుకుంటే నొప్పి పుడుతుందని వెనకాడుతుంటారు. నిజానికి ఇన్సులిన్ ఇంజెక్షన్ సూది చిన్నగా, సన్నగా ఉంటుంది. ఇప్పుడు కొత్తరకం సూదులు చాలా వచ్చాయి. 28 నుంచి 32 నంబరు వరకూ ఉన్నాయి. నంబరు ఎంత పెరిగితే అంత సన్నవని చెప్పుకోవచ్చు. సూదుల మీద సిలికాన్ పూత ఉండటం వల్ల నునుపుగా, మెత్తగానూ ఉంటాయి. ఇవి 4 మి.మీ. నుంచి 12 మి.మీ. పొడవే ఉంటాయి. అందువల్ల ఎంత గట్టిగా గుచ్చినా కండరం, ఎముకకు తాకవు. చర్మం పైపొరకే పరిమితమవుతాయి. గుచ్చుకున్న సంగతీ పెద్దగా తెలియదు. చీమ కుట్టినట్టు అనిపించొచ్చు. కడుపు వద్ద అయితే అసలు సూది తీసుకున్నట్టయినా తెలియదు. మన భారతీయుల్లో తొడ, భుజం వద్ద కొవ్వు పదార్థం తక్కువ. స్పర్శజ్ఞానం ఎక్కువ. అందువల్ల సూదిని పొడిచినప్పుడు కండరం, నాడులు తగులుతాయి. కండరంలోకి ఇన్సులిన్ వెళ్తే కరిగిపోయి, తక్కువసేపే పనిచేస్తుంది. సూది నాడులకు తగిలితే గుచ్చుకున్నట్టు తెలుస్తుంది. అదే పొట్ట భాగంలోనైతే కొవ్వు ఎక్కువగా ఉంటుంది. స్పర్శను తెలియజేసే నాడుల చివర్లు అంతగా ఉండవు. కాబట్టి సూదిని గుచ్చినా పెద్దగా తెలియదు. పొట్ట మీద రెండు వేళ్లతో చర్మాన్ని పట్టి, నొక్కినప్పుడు మధ్య భాగం తాత్కాలికంగా మొద్దుబారుతుంది. అక్కడ స్పర్శ తెలియదు. సూది గుచ్చుకున్నట్టు అనిపించదు. మీ అమ్మగారిని డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే ఇంజెక్షన్ ఇచ్చి చూపుతారు. ఎలా తీసుకోవాలో నేర్పిస్తారు. కాబట్టి తానే తీసుకోవటానికి అంగీకరించొచ్చు.

నడుం చుట్టూ ఉండే చర్మం పొర, పిరుదులకూ ఇన్సులిన్ తీసుకోవచ్చు. కాకపోతే దీనికి ఇతరుల సాయం కావాలి. ఇంజెక్షన్ తీసుకోవటానికి కష్టపడే పెద్దవాళ్లకిది అనువు కూడా. సూదిని చూడరు కాబట్టి పెద్దగా తెలియదు.

సూదిని ఏటవాలుగా గుచ్చితే నొప్పి పుడుతుంది. కాబట్టి నిట్ట నిలువుగా (90 డిగ్రీల కోణంలో) గుచ్చాలి. ఒక సూదిని మూడు రోజుల వరకూ లేదా సిలికాన్ పూత గరుకుగా అయ్యేంతవరకూ వాడు కోవచ్చు. ఎవరి సూదిని వారే వాడుకుంటారు కాబట్టి దాన్ని స్పిరిట్‌తో గానీ వేడి నీటితో గానీ శుభ్రం చేయొద్దు. అలా చేస్తే సిలికాన్ పూత కరిగిపోతుంది. అలాగే వేలితో అంటుకోకూడదు, కింద పడేయ కూడదు. ఇంజెక్షన్ తీసుకున్నాక సూదిని దాని గొట్టంలో జాగ్రత్తగా పెట్టి, భద్రపరచుకోవాలి. ఇంజెక్షన్ తీసుకున్నాక రుద్దకూడదు. రుద్దితే ఇన్సులిన్ త్వరగా లోపలికి వెళ్తుంది. ఒకవేళ రక్తం చుక్క వస్తే దూదితో అద్దితే సరిపోతుంది.

ఎప్పుడూ ఒకటే చోట కాకుండా వేర్వేరు చోట్ల ఇంజెక్షన్ తీసుకోవాలి. ఒకటే చోట ఎక్కువసార్లు తీసుకుంటే అక్కడ కొవ్వు పదార్థం పెరిగి, కాయలా తయారవుతుంది.

# జగన్ అడ్డాపై టీడీపీ జెండా

రాయలసీమలోనే పులివెందుల అంటే వైఎస్ ఫ్యామిలీకి అడ్డా. 30 ఏళ్లుగా పులివెందుల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలు అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. అసెంబ్లీ నియోజకవర్గంలోనూ వైఎస్ఆర్ ఆ తర్వాత జగన్ పోటీ చేస్తూ.. నియోజకవర్గాన్ని తమ అడ్డాగా మార్చుకున్నారు. 2024 ఎన్నికల తర్వాత ఏపీలో మారిపోయింది సీన్. జగన్ పార్టీ వైసీపీ 11 స్థానాల్లోనే గెలవటంతో జగన్ హవా తగ్గిందనే చెప్పాలి. ఇదే సమయంలో జగన్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో.. పులివెందుల జడ్పీటీసీకి ఉప ఎన్నిక వచ్చింది. 30 ఏళ్లుగా ఏకగ్రీవంగా జరుగుతున్న ఎంపిక.. ఈసారి ఎన్నికలకు దారి తీసింది. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య లతారెడ్డి బరిలోకి దిగటంతో ఆసక్తిగా మారింది. అసెంబ్లీ ఎన్నిక స్థాయిలో హోరాహోరీగా ప్రచారం జరిగింది. ఎట్టకేలకు పులివెందుల జడ్పీటీసీని టీడీపీ కైవసం చేసుకున్నది. 30 ఏళ్ల తర్వాత పులివెందుల జడ్పీటీసీ టీడీపీ వశం అయ్యింది. ఏడాదిన్నర కూటమి.. టీడీపీ, జనసేన, బీజేపీ పాలనకు జనం ఇచ్చిన రిఫరెండం ఇది అంటున్నారు టీడీపీ నేతలు.

జగన్ అడ్డాగా ఉన్న పులివెందుల గడ్డపై టీడీపీ జెండా ఎగరటం అనేది టీడీపీ పార్టీలో జోష్ తీసుకొచ్చింది. జగన్ పై వ్యతిరేకతకు నిదర్శనం అని.. ప్రజాస్వామ్యం గెలిచింది అంటోంది టీడీపీ. 30 ఏళ్లుగా జగన్ అరాచకాలకు జనం ఇచ్చిన తీర్పు అంటున్నారు టీడీపీ నేతలు, కార్యకర్తలు. టీడీపీ అభ్యర్థి లతారెడ్డి 6వేల 716 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డిపై 6 వేల 33 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి కేవలం 683 ఓట్లకే పరిమితమయ్యి డిపాజిట్లు కూడా దక్కించుకోలేకపోయారు. టీడీపీ గెలుపు ద్వారా పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని తిరిగి తీసుకొచ్చామంటున్నారు టీడీపీ మంత్రులు. ఎమ్మెల్యేలు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని.. జగన్ ఇక పార్టీని మూసేసుకోవటమే బెటర్ అంటూ సూచనలు, సలహాలు ఇస్తున్నారు టీడీపీ నేతలు.

## ఏపీలో రాగల 24 గంటల్లో పలు జిల్లాలకు 'ఫ్లాష్ ఫ్లడ్' ముప్పు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలతో పలు జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. ఈ నేపథ్యంలో, రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, యానాం ప్రాంతాలకు ఆకస్మిక వరదలు (ఫ్లాష్ ఫ్లడ్స్) సంభవించే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలతో పాటు యానాంలో ఈ ముప్పు అధికంగా ఉందని స్పష్టం చేయడంతో అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. వర్షాల కారణంగా కృష్ణా నదికి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం 4 లక్షల క్యూసెక్కులు దాటుతుండటంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. నదీ పరివాహక ప్రాంతాలు, లంక గ్రామాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. ఎవరూ వరద నీటిలో ఈతకు వెళ్లవద్దని, చేపల వేట కోసం నదిలోకి ప్రవేశించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నాటు పడవలపై ప్రయాణాలు ప్రమాదకరమని హెచ్చరించారు. ముందుజాగ్రత్త చర్యగా కళింగపట్నం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం పోర్టులలో ప్రమాద సూచికలను ఏర్పాటు చేశారు. ప్రస్తుత అల్పపీడనం శుక్రవారానికి మరింత బలపడి పశ్చిమ వాయవ్య దిశగా ఉత్తరాంధ్ర-ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగవచ్చని ఆయన అంచనా వేశారు. గురువారం నాడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విజయనగరం, నంద్యాల, పల్నాడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## హైకోర్టులో వైసీపీకి షాక్..
## రీపోలింగ్ పై ఎన్నికల కమిషన్ దే తుది నిర్ణయమన్న హైకోర్టు

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఘోర ఓటమితో షాక్ లో ఉన్న వైసీపీకి... ఏపీ హైకోర్టులో మరో షాక్ తగిలింది. ఈ రెండు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ అవకతవకలకు పాల్పడిందని... పులివెందుల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో, ఒంటిమిట్టలోని 30 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని లేదా పోలింగ్ పై స్టే విధించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... ఈ విషయంలో తాము కలగజేసుకోలేమని తెలిపింది. రీపోలింగ్ పై ఎన్నికల కమిషన్ దే తుది నిర్ణయమని స్పష్టం చేసింది.

మరోవైపు, పిటిషన్ ను హైకోర్టు విచారించే సమయానికే పులివెందుల ఫలితాలు వెల్లడయ్యాయి. ఇంకోవైపు, పులివెందుల స్థానంలో రెండు చోట్ల రీపోలింగ్ నిర్వహించామని హైకోర్టుకు ఈసీ తరపు న్యాయవాదులు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. "పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం" అని ఆమె అన్నారు. అయితే, ఈ దాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. "మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుంది" అని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. "మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం సంకోచించము అనే విషయాన్ని ప్రపంచం గుర్తించింది" అని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించడంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' సాధించిన పురోగతికి ఆపరేషన్ సిందూర్ ఒక పరీక్షలా నిలిచిందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. "మన దేశీయ తయారీ రంగం కీలక స్థాయికి చేరుకుంది. భద్రతా అవసరాల్లో చాలా వరకు మనం స్వయం సమృద్ధి సాధించాం" అని ఆమె తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, డిజిటల్ చెల్లింపులు, పట్టణ మౌలిక వసతులు, వ్యవసాయ సంస్కరణల్లో దేశం సాధించిన ప్రగతిని అభినందించారు. అమృత్ వంటి పథకాలు, 4జీ కనెక్టివిటీ విస్తరణ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, భూమి, నదులు, పర్వతాలు, జీవరాశులతో మన సంబంధాన్ని పునర్నిర్వచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలో సైనికులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవ్యవస్థ సభ్యులు, దౌత్యవేత్తలు, ప్రవాస భారతీయులకు ఆమె స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చాలా పార్టీల్లో చంద్రబాబుకు బ్రోకర్లు ఉన్నారు

- మొదటి పేజీ తరువాయి

ఎదుటే టీడీపీ కార్యకర్తలు దొంగ ఓట్లు వేశారని ఆరోపించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో వైసీపీ ఓటమి తర్వాత మీడియాతో మాట్లాడుతూ పేర్ని నాని ఈ వ్యాఖ్యలు చేశారు.

పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని టీడీపీ నేతలే నమ్మడం లేదని పేర్ని నాని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ కార్యకర్తలు పులివెందులలో ఓటు వేశారని చెప్పారు. పులివెందులలో టీడీపీ నేతల అరాచకాలను ప్రజలంతా చూశారని అన్నారు. ఒక ప్లాన్ ప్రకారమే ఎన్నికల సంఘం రీపోలింగ్ పెట్టిందని ఆరోపించారు. సీసీ ఫుటేజ్, వెబ్ క్యాస్టింగ్ ఇచ్చేందుకు ఎన్నికల సంఘానికి భయం ఎందుకని ప్రశ్నించారు. టీడీపీ నేతలు ఇచ్చిన వీడియోల్లోనే దొంగ ఓటర్లు బయటపడ్డారని తెలిపారు. పోలింగ్ బూత్ ల వద్ద మహిళలు కనిపించలేదని చెప్పారు.

ఈ జడ్పీటీసీ ఉప ఎన్నికల విజయంతో చంద్రబాబు సాధించింది ఏమిటని ప్రశ్నించారు. పులివెందులలో టీడీపీ నేతలే వైసీపీకి ఓటు వేశారని పేర్ని నాని తెలిపారు. రాబోయే రోజుల్లో టీడీపీకి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. చాలా పార్టీల్లో చంద్రబాబుకు బ్రోకర్లు ఉన్నారని తీవ్ర వ్యాఖ్యలుద

చేశారు. ఇతర పార్టీల్లో బ్రోకర్లను పెట్టుకుని పనిచేయడం చంద్రబాబు నైజమని విమర్శించారు. కూటమిలో బీజేపీ, జనసేనలు డమ్మీ పార్టీలని ఎద్దేవా చేశారు.

## జమ్ము కశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్... 38 మంది మృతి

జమ్మూ కశ్మీర్‌లో గురువారం మధ్యాహ్నం క్లౌడ్ బరస్ట్ సంభవించింది. కిష్త్వార్ జిల్లాలోని చషోటి గ్రామంలో కుండపోత వర్షం కారణంగా సంభవించిన ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఇద్దరు కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) సిబ్బందితో సహా 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రకృతి విపత్తులో మరో 100 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వరద ఉద్ధృతికి గ్రామంలోని పలు ఇళ్లు కొట్టుకుపోయాయి. చషోటి గ్రామం హిమాలయాల్లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాతా చండీ ఆలయానికి చివరి రహదారి మార్గంగా ఉంది. అలాగే ప్రతి ఏడాది జరిగే మచైల్ మాతా యాత్రకు ప్రారంభ స్థానం. ఈ ఆకస్మిక వరదల కారణంగా యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటివరకు 38 మృతదేహాలను వెలికితీశామని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని కిష్త్వార్ పోలీసు కంట్రోల్ రూమ్ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై సమాచారం అందిన వెంటనే సైన్యం, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్),ద

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్) బృందాలు రంగంలోకి దిగాయి. సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్ దళాలు సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టాయి. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వైద్య బృందాలు, సహాయక సామగ్రితో ఘటనా స్థలానికి చేరుకుని సేవలు అందిస్తున్నాయి.

## అసలైన ప్రజా తీర్పు అంటే ఇదే!

- మొదటి పేజీ తరువాయి

ఓటు వేసుకోగలిగారని ఆయన అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. "జడ్పీటీసీ ఉప ఎన్నికల విజేతలకు అభినందనలు. పులివెందుల, ఒంటిమిట్టల్లో ప్రజాస్వామ్యయుత పోటీ ద్వారా అసలైన ప్రజా తీర్పు వెలువడింది. పులివెందుల, ఒంటిమిట్ట మండలాల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థులు సాధించిన విజయం కచ్చితంగా ఆయా మండలాల ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. ఆయా మండలాల్లో విజయం సాధించిన లతారెడ్డి, ముద్దుకృష్ణా రెడ్డిలకు హృదయపూర్వక అభినందనలు.

గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో... కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదు. నామినేషన్ వేద్దామనుకొన్నవారిపై దాడులు చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. ఏకగ్రీవాలకు వెసులుబాటు ఉంది కానీ... ఏకపక్షంగా సాగినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు రాకపోవచ్చు. పులివెందులలో పోటీ ఉండటం వల్లే... ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్ళి తమ తీర్పు వెల్లడించారు. ఇప్పటి వరకూ ఏకగ్రీవం పేరుతో ఎవరూ పోటీలో లేకుండా చేసుకొంటూ వచ్చారు. ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలలో పోటీకి ఆస్కారం కలిగింది. మూడు దశాబ్దాల తరవాత స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు నచ్చినవారికి ఓటు వేసుకోగలిగామని పులివెందుల ఓటర్లు చెప్పారు అంటే అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో రాష్ట్రమంతా అర్థం చేసుకొంటోంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో నియమావళి ప్రకారం నామినేషన్ల ప్రక్రియ సాగింది. అభ్యర్థులు ప్రచారాలు చేసుకొన్నారు. పోలింగ్ సాగింది. ఎన్నికల నిర్వహణ మూలంగా ప్రజా తీర్పు స్పష్టంగా వెలువడింది.

ఈ ప్రక్రియ ఇష్టం లేని పార్టీ ప్రతి దశలో కవ్వింపు చర్యలకు దిగింది. ఎన్నికలు సాగటం నచ్చక, అసహనంతో ప్రభుత్వంపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ అధికారులు, పోలీసులు సంయమనంతో వ్యవహరించారు. పోలింగ్ సందర్భంలో హింసకు తావు లేకుండా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు అభినందనలు తెలియచేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్ర ఆదాయం పెంచాలి..
## పన్ను ఎగవేతకు ఏఐతో చెక్

- మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. గురువారం నాడు ఆదాయార్జన శాఖలపై సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు అన్ని మార్గాలపైన దృష్టి పెట్టాలని సూచించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలో చేపట్టే కాంట్రాక్టు పనులకు వినియోగించే వాహనాల పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులను రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని కాంట్రాక్టు సంస్థలు పొరుగు రాష్ట్రాల్లో పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేయటం వల్ల రాష్ట్ర ఆదాయం కోల్పోతున్నామని, దీనిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

**మద్య ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యం**

కూటమి ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు, ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగానే భూ రిజిస్ట్రేషన్ విలువలు ఉండాలని నిర్దేశించారు. క్రయ విక్రయాలును శాస్త్రీయంగా విశ్లేషించాలని... భూమి విలువలు పెంచుకుంటూ పోవటం సరికాదని అన్నారు. మార్కెట్ విలువలు, ప్రాపర్టీ డేటా కోసం డేటా అనలటిక్స్ వినియోగించాలని అన్నారు. పన్ను ఎగవేతలను గుర్తించడానికి, ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు చేయండంతో పాటు సాంకేతిక వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.

**ఈవీలకు రాయితీల కొనసాగింపు**

భూమి వివరాలను జీఐఎస్ ద్వారా ల్యాండ్ మ్యాపింగ్ చేయాలని, ఈ-రిజిస్ట్రేషన్లు, బౌండరీలను జీఐఎస్ సహాయంతో మ్యాప్ చేయాలని సూచించారు. వాహనాల పన్ను చెల్లింపులు సక్రమంగా జరిగేలా ఆర్టీజీఎస్, సీసీ కెమెరాలను ఉపయోగించాలని సీఎం స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రస్తుతం ఇస్తున్న రాయితీని కొనసాగించాలని ఆదేశించారు. స్క్రాప్ వాహనాల పాలసీని కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్, శాటిలైట్ టెక్నాలజీతో గనుల తవ్వకాలను గుర్తించి డేటా అనలటిక్స్ ద్వారా ఆదాయాన్ని పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు.

**మున్సిపాలిటీల్లో ఆటో మ్యుటేషన్**

ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే వివరాలతో పాటు టెక్నాలజీ ఆధారంగా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ఆటో మ్యుటేషన్ జరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మున్సిపల్ రికార్డుల్లో తప్పులు సవరించి జియో ట్యాగింగ్ చేయాలని సీఎం సూచించారు. ఆధార్, మొబైల్, ఎలక్ట్రిసిటీ డేటాను కూడా అనుసంధానించి పన్ను వసూళ్ళ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు ప్రక్రియ 2026 ఫిబ్రవరికి పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. పంచాయతీల్లో నిర్వహించే ఖాతాలను ఆడిట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అటవీశాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలతో రూ.1,500 కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశముందని... అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలపై దృష్టి పెట్టాలన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా ఆదాయం ఆర్జించే మార్గాలను కూడా చూడాలన్నారు.

## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకున్నారని తెలిపారు. ఇది ఎంతో కష్టపడి సాధించిన విజయమని అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు తిరోగమనాన్ని కాదని, పురోగతికి పట్టం కట్టారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థుల విజయం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన మారెడ్డి లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల మద్దతుతోనే ఈ విజయం సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు.

## గెలిచామని మీరు అనుకుంటున్నారు..
## ప్రజలు అనుకోవడం లేదు

- మొదటి పేజీ తరువాయి

అనుకోవడం లేదని చెప్పారు. ప్రజలు ఓటు వేస్తే కదా... మీరు గెలిచామని చెప్పుకోవడానికి అని అవినాశ్ అన్నారు. మీకు ఓటు వేసిన మీ దొంగ ఓటర్లు కూడా మీరు గెలిచారని అనుకోవడం లేదని ఎద్దేవా చేశారు. అసలైన ఓటర్లు ఓటు వేయలేదు కాబట్టి మీరు గెలిచారని వాళ్లు అసలే అనుకోరని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలతో వైసీపీ కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని అవినాశ్ అన్నారు. వీరికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజు వస్తుందని చెప్పారు. అప్పుడు మనం వీళ్ల మాదిరి దొంగ ఓట్లతో కాకుండా... మనం ఎప్పుడూ చేసే విధంగా నిజమైన ఓటింగ్ తోనే వీళ్లకు గుణపాఠం చెబుదామని అన్నారు.

## భారతదేశమే టార్గెట్...

- మొదటి పేజీ తరువాయి

మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింత తీవ్రతరం చేసేలా ఉంది.

అత్యాధునిక సాంకేతికతతో పనిచేసే ఈ దళానికి ప్రత్యేక కమాండ్ ఉంటుందని, యుద్ధ సమయాల్లో క్షిపణుల మోహరింపు, ప్రయోగాన్ని ఇది పర్యవేక్షిస్తుందని పాక్ సైనిక వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా భారత్‌ను దృష్టిలో ఉంచుకొనే ఈ దళాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఓ సైనికాధికారి ఒక ఆంగ్ల వార్తా సంస్థతో చెప్పడం గమనార్హం. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి క్షిపణి దాడులను ఎదుర్కొనే వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రకటనకు కొద్ది గంటల ముందే, ప్రధాని షెహబాజ్ సింధూ నది జలాల విషయంలో భారత్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది పాకిస్థాన్‌కు జీవనాధారమని, దాని నుంచి ఒక్క చుక్క నీటిని మళ్లించినా భారత్ మరచిపోలేని గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. కేవలం ప్రధాని మాత్రమే కాకుండా, పాక్ సైన్యాధిపతి అసీం మునీర్, పీపీపీ నేత బిలావల్ భుట్టో సైతం భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో మాట్లాడుతూ, భారత్‌ను ఒక మెర్సిడెస్ కారుతో, పాకిస్థాన్‌ను ఒక డంప్ ట్రక్కుతో పోల్చిన మునీర్... రెండూ ఢీకొంటే నష్టం ఎవరికి ఎక్కువని ప్రశ్నించారు. సింధూ నదిపై భారత్ డ్యామ్ నిర్మిస్తే క్షిపణులతో పేల్చేస్తామని, తాము మునిగితే ప్రపంచంలో సగాన్ని తమతో పాటే తీసుకెళతామంటూ పరోక్షంగా అణు హెచ్చరికలు చేశారు. మరోవైపు, భారత ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పాకిస్థాన్ ప్రజలందరూ ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపునిచ్చారు. ఈ వరుస పరిణామాలు భారత్-పాక్ సంబంధాలపై ఆందోళన కలిగిస్తున్నాయి.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# సంక్షేమానికి కేరాఫ్ కూటమి ప్రభుత్వం





- ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్నాం
- మంత్రి సుభాష్
- అన్నదాతకు అందలం - స్త్రీశక్తి పథకానికి శ్రీకారం

**రామచంద్రపురం, ఆగస్టు 14 ,పెన్ పవర్:**రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కేవలం కూటమి ప్రభుత్వమే సాధ్యమని, ఆచరణలో అమలు చేసి చూపించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం రామచంద్రపురం మండలం హసనాబాద్‌లో రామచంద్రపురం నియోజకవర్గ రైతులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తలపాగా చుట్టుకుని, రైతులతో కలిసి ట్రాక్టర్ నడుపుతూ మంత్రి సుభాష్ ర్యాలీని ముందుండి నడిపించారు. ఈ ర్యాలీ ద్రాక్షారామం మార్కెట్ యార్డు వరకు కొనసాగింది.

మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా నెరవేర్చారని, రైతాంగానికి ఊరటనిచ్చారని ప్రశంసించారు.

అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ, "దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు సుఖసంతోషాలతో ఉండాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. 'రైతే రాజు' అనే నినాదాన్ని సాకారం చేస్తూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు భరోసా కల్పించాం" అన్నారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలు, కేంద్రం పిఎం కిసాన్ కింద 6 వేల రూపాయలుమొత్తం సంవత్సరానికి 20 వేల రూపాయలు ప్రతి రైతుకు అందజేస్తున్నట్టు తెలిపారు. తొలి విడతగా 7 వేల రూపాయలు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.3,174 కోట్లు జమ చేశామని చెప్పారు. రైతుల ప్రయోజనాల కోసం 90% సబ్సిడీతో బిందు సేద్యం, ఎరువులు, డ్రోన్లు అందించామని, వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో 26 వేల మంది రైతులకు రూ.61 కోట్ల రాయితీ ఇచ్చామని వివరించారు. కిసాన్ డ్రోన్ల కోసం 875 రైతు సంఘాలకు రూ.70 కోట్ల రాయితీలు మంజూరు చేశామని తెలిపారు. పొగాకు రైతుల నుండి 8 మిలియన్ కిలోల కొనుగోలు చేసి రూ.273 కోట్లు, మామిడి, కోకో రైతులకు రూ.184 కోట్లు లబ్ధి చేకూర్చినట్లు వెల్లడించారు. ఖరీఫ్ సీజన్‌లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.8,282 కోట్లు, రబీ సీజన్‌లో 19.84 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి రూ.4,575 కోట్లు 24 గంటల లోపు చెల్లించామని అన్నారు. పాడి రైతులకు 5 వేల మెట్రిక్ టన్నుల పశు మేతను 50% రాయితీతో అందించామని, వేటలేని కాలంలో 1.30 లక్షల మంది మత్స్యకారులకు భృతి రూ.20 వేల రూపాయలకు పెంచి రూ.258 కోట్లు చెల్లించామని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, తెలుగు యువత అధ్యక్షులు ప్రసాద్, మండల అధ్యక్షులు ఉండవల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, గరికపాటి సూర్యనారాయణ, చింతపల్లి వీరభద్రరావు ,కంచుమర్తి బాబూరావు,కాజులూరు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చవ్వాకుల డాక్టర్ బాబు,దేగల సతీష్,దడాల నాగార్జున, కోట తాతబ్బాయి, ఏఎం సి డైరెక్టర్ పలివెల శ్రీనివాసరావు, కొల్లు హనుమంతరావు చౌదరి, వడ్లపాటి వెంకటరమణ, దొరబాబు,చందాల ఆదినారాయణ,పెంకే అప్పారావు,అంగర కృష్ణ,పుణ్య మంతుల రామకృష్ణ,వనుం వీరబ్రహ్మం, తదితరులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల నేపథ్యంలో అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 14:**రానున్న నాలుగైదు రోజులు అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు ఉన్న అధికారులు, సిబ్బంది ఎటువంటి సెలవులు పెట్టకుండా తమ ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, డిఆర్వో టి.సీతారామ మూర్తి లతో కలిసి జిల్లా, క్షేత్ర స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనరబుల్ ప్రాంతాల్లో రక్షణ చర్యలు తక్షణం చేపట్టాలని, స్థానిక పరిస్థితులను అనుసరించి ముంపు ముప్పు ఉన్న పాఠశాలలకు సెలవు ప్రకటించే విషయంపై తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతాలు, కాలువలు, చెరువులలో స్నానానికి వెళ్లే పిల్లలు, యువకులను నియంత్రించడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఏటిగట్లు, కాలువగట్ల పటిష్టతపై తనిఖీలు జరపాలని తెలిపారు. అధిక వర్షాల వల్ల కలిగే పంటనష్టం, రహదారి దెబ్బతినడం, ప్రజా సౌకర్యాల లోపాలపై వివిధ ప్రభుత్వ శాఖలు అంచనా వేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రెవెన్యూ, వ్యవసాయ, రోడ్లు–భవనాలు, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్, పౌర సరఫరాల శాఖలు తమ పరిధిలో నష్టపరిచిన వనరులను సమీక్షించి, ఖచ్చితమైన గణాంకాలతో కూడిన నివేదికలను 24 గంటల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఈ నివేదికల ఆధారంగా తక్షణ సహాయ చర్యలు, పునరుద్ధరణ పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఆరోగ్య, శానిటేషన్ చర్యలు, ఆరోగ్య శాఖ అత్యవసర మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అన్ని కేంద్రాల్లో సిద్ధంగా ఉంచి, తగిన వైద్య సిబ్బంది విధుల్లో ఉండేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షం వల్ల నీటిమునిగిన ప్రాంతాలు, డ్రైనేజీలు, మురుగునీటి ప్రవాహాలు శుభ్రపరచడం, చెత్త నిల్వలు తొలగించడం, దోమల నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్, గ్రామ పంచాయతీలు, ఆరోగ్య విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. వర్షానంతరం వ్యాధుల వ్యాప్తి నివారణ కోసం క్లోరినేషన్, యాంటీ లార్వా స్ప్రే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే జిల్లా, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో 24 గంటల కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితులు, ప్రమాద సూచనలు గమనించిన వెంటనే సంబంధిత కంట్రోల్ రూమ్ నంబర్లకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లా డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టరేట్ లో జిల్లా కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 8977935611,
రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 0883-2442344,
కొవ్వూరు డివిజన్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 08813-231488,
రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పరిధిలోని కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9494060060 లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం: జిల్లా కలెక్టర్ షణ్మోహన్



- ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణ

**కాకినాడ పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14 :**79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, జేసీ రాహుల్ మీనా, పోలీస్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ప్రధాన స్టేజ్, అతిథుల కూర్చునే ప్రదేశాలు, సాధారణ ప్రజల కోసం కుర్చీలు, స్టాల్స్, సకటాలు వంటి ఏర్పాట్లను వారు పరిశీలించారు. అధికారులు సమన్వయంతో పని చేసి వేడుకల రోజున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శుక్రవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. ఈ పరిశీలనలో ట్రైనీ కలెక్టర్ మానీషా,డీఆర్వో వెంకటరావు,

-4లో

# ముంపు ప్రాంత కార్యాలయాల్లో రికార్డుల భద్రతకు చర్యలు







- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 14:** భారీ వర్షాల నేపథ్యంలో పల్లపు ప్రాంతాలలో ఉన్న కార్యాలయాల రికార్డుల భద్రతపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఇన్చార్జి డిఆర్ఓ కొత్త మాధవితో కలిసి ముమ్మిడివరంలోని బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పలు కార్యాలయాలు ముంపు బారిన పడిన దృష్ట్యా పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్, తాసిల్దార్ కార్యాలయం, ఉప ఖజానా అధికారి వారి కార్యాలయాలను సందర్శించి భద్రపరిచిన రికార్డులు రికార్డు రూములను కంప్యూటర్లు భద్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు నమోదైన నేపథ్యం లో స్థానికంగా పల్లపు ప్రాంతాలలో ఉన్న ఈ మూడు కార్యాలయాలు రికార్డులు ఏ విధంగా ఉన్నది పరిశీలించడం జరిగిందన్నారు. అన్ని రికార్డులు భద్రంగా ఉన్నాయని ముంపు దృష్ట్యా రికార్డు రూములు కూడా భద్రతపై మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మూడు కార్యాలయాలలో రికార్డుల భద్రతకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకునేందుకు అవసరమైన నివేదికలను రూపొందించాలని ఇన్చార్జి డిఆర్ఓ కే మాధ విని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి టి ఆచార్య తాసిల్దార్ సుభాష్ రెవెన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 250 అడుగుల త్రివర్ణ పతాకంతో గ్రామం గర్వంగా మెరిసింది







- త్రివర్ణ పతాకాన్ని భుజాన వేసుకుని "హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు
- జాతీయ జెండా రెపరెపలాడుతుంటే చిన్నారుల కళ్లలో మెరిసిన ఆనందం

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 14:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం గురువారం దేశభక్తి జ్వాలతో మిన్నంటింది. రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 250 అడుగుల పొడవైన త్రివర్ణ పతాకాన్ని భుజాన వేసుకుని "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ నిర్వహించగా, చూసిన వారందరి గుండెల్లో దేశప్రేమ పొంగిపొర్లింది. జాతీయ జెండా రెపరెపలాడుతుంటే చిన్నారుల కళ్లలో మెరిసిన ఆనందం ప్రత్యేకం. "వందే మాతరం", "జై హింద్" అంటూ ప్రతీ వీధి మార్మోగిపోయింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సూరిబాబు మాట్లాడుతూ ఎ "మన త్రివర్ణ పతాకం త్యాగానికి, శాంతికి, అభివృద్ధికి ప్రతీక. ఇది మన ఐక్యతకు చిహ్నం" అని ఉత్సాహపరిచారు. విద్యార్థుల క్రమశిక్షణ, దేశభక్తి ఉత్సాహం చూసి పెద్దలు ప్రశంసలు కురిపించారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అందరూ కలిసి ఈ ర్యాలీని విజయవంతం చేశారు. గురువారం ర్యాలి కేవలం పాఠశాల వేడుక కాకుండా, గ్రామమంతా గర్వపడే ఉత్సవంగా మారింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలి



- వైసిపి మండల కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 14:**మండలంలోని పిడతామామిడిలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని డిసిసిబి మాజీ డైరెక్టర్ వైసిపి మండల కమిటీ అధ్యక్షుడు యెజ్జువెంకటేశ్వర్లు బిఎస్ఎన్ఎల్ జిల్లా మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. గురువారం రాజమహేంద్రవరంలో జిల్లా జనరల్ మేనేజర్ పి రాజును కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని, గ్రామంలో సిగ్నల్ లేక ప్రజల పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని త్వరలోనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారని వెంకటేశ్వర రావు తెలిపారు.

## వై రామవరం ఎంఈఓ 2 గా జోగేశ్వరరావు



**వై రామవరం, పెన్ పవర్, ఆగస్టు 14:** వై రామవరం మండల విద్యాశాఖ అధికారి 2 గా ఎం జోగేశ్వరరావు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు.

ఈయన అడ్డతీగల మండలం గొంటువాని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ వై రామవరం ఎంఈఓ 2 గా రావడం జరిగిందని తెలిపారు. మండలంలోని పలువురు ఉపాధ్యాయులు ఎంఈఓ 2 ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జోగేశ్వరరావు మాట్లాడుతూ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ విధులు నిర్వర్తించడం జరుగుతుందన్నారు.

## సమాజ సేవకు మేము సైతం అంటున్న దుచ్చర్తి పోలీసులు...

**అడ్డతీగల ,పెన్ పవర్ ,ఆగస్టు 14:** అడ్డతీగల మండలం దుచ్చర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కొద్ది నెలలుగా ప్రమాదబరితం గా ఉన్న కరెంటు స్తంభం ప్రస్తుత వర్షాలకు నేలకు వరగడానికి సిద్ధంగా ఉంది ,దీన్ని గుర్తించిన దుచ్చర్తి ఎస్సై పార్థసారథి తమ సిబ్బందితోపాటు, ఏపీ ఎస్పీ సిబ్బంది, గ్రామస్తులు ,కరెంటు సిబ్బందిని కూడా తీసుకుని వెళ్లి కరెంటు స్తంభాన్ని యధాస్థానంలో ఏ ప్రమాదం లేకుండా చేశారు. ఈ కరెంట్ స్తంభం పడిపోయినట్లయితే ప్రమాదం జరిగేది, అంతేకాకుండా మూడు పంచాయతీలు అనగా డి.రామవరం, దుచ్చర్తి,దాకోడు కరెంటు లేకుండా ఇబ్బంది పడే వారు. ప్రజల కనీస అవసరాలకు మేము సైతం అంటున్నా ఎస్సై పార్థసారథి మరియు వారి సిబ్బందిని, మూడు పంచాయితీల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇలానే పోలీస్ ప్రజల మధ్య మంచి అవగాహన కలిగి ఉండాలని, అక్కడ ప్రజలు



కోరుకుంటున్నారు.

## యూరియా కోసం రైతుల మధ్య వాగ్వాదం



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 14:**యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు, సీతానగరం మండలంలోని యూరియా కొరత వెంటాడుతుంది. రాపాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఎదుట బారులు తీరారు,ప్రాథమిక సహకార సంఘానికి ఒక లోడు యూరియా రావడంతో రైతులు ఒక్కసారిగా ఎగబడటంతో కాసేపు తోపులాట చోటు చేసుకుంది.నాలుగు రోజుల నుంచి యూరియా కోసం పడిగాపులు కాస్తు న్నామని, ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకబస్తా మాత్రమే ఇవ్వడంతో

ఆందోళన నెలకొంది.అవి దుకాణాల యజమానులు మాత్రం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తమకు నచ్చిన వారికి యూరియాను విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.సరిపోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించా లని వారు డిమాండ్ చేస్తున్నారు.రైతులకు అవసరం లేకపోయిన దుకాణాల వారు సూచించిన ఎరువులు తీసుకుంటేనే యూరియా ఇవ్వడం, యూరియాను అధిక ధరకు అమ్మకాలు జరుగుతున్నాయని రైతులు వాపోతున్నారు.దుకాణాల యజమానులు మాత్రం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తమకు నచ్చిన వారికి యూరియాను విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం యూరియా కొరత రైతులను వెంటా డుతోంది. అధికారులు మాత్రం యూరియా కొరత లేనట్లు ప్రకటనలు చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా రైతులకు తిప్పలు తప్పడం లేదని తేట తెల్లమవుతుంది. యూరియా కొరతపై వ్యవసాయ అధికారులు జిల్లావ్యాప్తంగా కొరత ఉందని చెబుతున్నారు..రైతులు మాత్రం చేసేది ఏమీ లేక ఇతర ఎరువులతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వరి పంట సాగుచేసే రైతులకు యూరియా కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఉరకలు వేస్తున్న పైడిపుట్ట పెద్దేరు...



**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు 14:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు అడ్డతీగల మండలం పైడిపుట్ట గ్రామ సమీపంలో ఉన్న పెద్దయేరు పైన కురుస్తున్న వర్షాలకు భారీగా ఉరకలు వేస్తోంది. పనుకురాతి పాలెం గ్రామ ప్రజలు ఈ ఏరు దాటి ప్రయాణించవలసి ఉంది,అయితే ప్రజలెవరు ఏరు దాటవద్దని పోలీసు వారు హెచ్చరికలు జారీ చేశారు .ఏటి వద్ద పోలీసులను కూడా కాపలాగా ఉంచి



అప్రమత్తం చేశారు,ఏ ఒక్కరు సాహసించి ఏటి పరివాహక ప్రాంతాల్లో దాటే ప్రయత్నాలు చేయవద్దని,అడ్డతీగల ఎస్సై బి.వినోద్ గ్రామస్తులకు సూచించారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం: జిల్లా కలెక్టర్ షణ్మోహన్

- 3 పేజి తరువాయి

జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఆర్డీవో ఎస్. మల్లిబాబు, కాకినాడ అర్బన్ తహాశీల్దార్ వి. జితేంద్ర, సమాచార %ఐ% ప్రజా సంబంధాల శాఖ డీడీ డి. నాగార్జున, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి. బాబురావు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సిద్ధార్థ కళాశాలలో వినూత్న రీతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 14.**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మండల పరిధి అంగరలోని శ్రీసిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు 79వ ఆకారంలో నిలుచుని విశేషంగా ఆకట్టుకున్నారు. జాతీయ జెండాను చేతపట్టి భారత్‌మాతాకి జై అంటూ నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ వాకా పరమేశ్వర, చైర్మన్ డాక్టర్ వి.దివ్యశేఖర్, కరస్పాండెంట్ వాకా రాజా మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ నాయకుల లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ప్రపంచ పటంలో అగ్రభాగాన దేశాన్ని నిలిపే లక్ష్యంతో విద్యార్థులు శ్రమించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ, కె.సాయిరామ్,నామాల శ్రీనివాస్,తోరంఅంగర శ్రీ సిద్ధార్థ కళాశాలలో వినూత్న రీతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 14.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మండల పరిధి అంగరలోని శ్రీసిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు 79వ ఆకారంలో నిలుచుని విశేషంగా ఆకట్టుకున్నారు. జాతీయ జెండాను చేతపట్టి భారత్‌మాతాకి జై అంటూ నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ వాకా పరమేశ్వర, చైర్మన్ డాక్టర్ వి.దివ్యశేఖర్, కరస్పాండెంట్ వాకా రాజా మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ నాయకుల లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ప్రపంచ పటంలో అగ్రభాగాన దేశాన్ని నిలిపే లక్ష్యంతో విద్యార్థులు



శ్రమించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ, కె.సాయిరామ్,నామాల శ్రీనివాస్,తోరం రాము అధిక సంఖ్య లో నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.రాము అధిక సంఖ్య లో నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వరుపుల రాజా 50వ జయంతి వేడుకలు





- మెగా రక్తదాన శిబిరంలో 300 మంది రక్త దానం
- ప్రభుత్వ పాఠశాలలకు 300 సీలింగ్ ఫ్యాన్ లు పంపిణీ

**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగస్టు 14 :** నియోజకవర్గంలో గురువారం దివంగత వరుపుల రాజా జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రాజకీయ, ప్రజాసేవా రంగాలలో చెరగని ముద్ర వేసిన వరుపుల రాజా స్మృతిని స్మరించుకుంటూ, స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్తిపాడు కేంద్రంలోని రాజా విగ్రహం వద్ద ఎమ్మెల్యే సత్యప్రభ, కూటమి శ్రేణులు, రాజా అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తరువాత లైన్స్ క్లబ్ హాలులో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ శిబిరం ప్రత్యేకత ఏమిటంటే, దివంగత రాజా తనయురాలు సత్య మాధురి స్వయంగా రక్తదానం చేసి మానవతా సేవలో తన సానుభూతి, సమర్పణను చాటుకున్నారు. రాజా అభిమానులు, కూటమి శ్రేణులు విస్తృత స్థాయిలో పాల్గొన్న ఈ రక్తదానంలో సుమారు 300 మంది రక్తదానం చేశారు. వైద్య సిబ్బంది పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమం మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడటం అన్న దానానికన్నా గొప్పదానం మరొకటి లేదని, ఈ ప్రయత్నం రాజా స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని పలువురు స్థానికులు అభిప్రాయపడ్డారు.

ఇదే వేడుకలలో భాగంగా, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు మూడు వందల సీలింగ్ ఫ్యాన్లను పంపిణీ చేశారు. ఈ ఫ్యాన్లను ఆయా పాఠశాలల అధ్యాపకులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. వేసవి కాలంలో విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ " వరుపుల రాజా ఎల్లప్పుడూ ప్రజాసేవకే ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన




చూపిన మార్గంలోనే నేను నడుస్తున్నాను. ఈ రోజు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి, పాఠశాలలకు ఫ్యాన్లు అందించడంలో సహకరించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. దివంగత వరుపుల రాజా జయంతి కేవలం స్మారకోత్సవం కాకుండా, సేవా స్ఫూర్తి మరియు సమాజానికి అంకితభావం ప్రదర్శించే వేదికగా మారింది.

## అఖిల్ జూనియర్ కాలేజీలో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



- సాంఘిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు
- చదువుతో పాటు ప్రతిభ ఉన్న వాటిలో విద్యార్థులు రాణించాలి

**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగస్టు 14 :** ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్‌లో అఖిల్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. సీనియర్, జూనియర్ విద్యార్థులు కలసికట్టుగా పాల్గొన్న ఈ వేడుకలు కళాశాలలో స్నేహపూర్వక వాతావరణాన్ని ప్రతిబింబించాయి. పాటలు, నృత్యాలు, స్కిట్స్‌తో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించగా, తల్లిదండ్రులు, అధ్యాపకులు, స్థానికులు హాజరై వారిని ప్రోత్సహించారు. కళాశాల కరస్పాండెంట్ ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ "సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య భేదాలు లేకుండా ఈ వేడుకలను జరపడం మా కళాశాల ప్రత్యేకత. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకం. ఈ సమయంలో చదువుపై దృష్టి, క్రమశిక్షణ, తల్లిదండ్రుల గౌరవం, సమాజ పట్ల అవగాహన అవసరమని అన్నారు. విద్యార్థులు కళాశాలలో విభేదాలు మానుకొని కలిసిమెలిసి ఉండి, చదువులో రాణించాలని సూచించారు. "మా సంస్థకు మద్దతు ఇస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో ప్రిన్సిపల్ ఇనకోటి సునీత, అనంతపల్లి శ్రీనివాస్, కోడూరి వర్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేశారు.




## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సమక్షంలో తోట రామకృష్ణ పుట్టినరోజు వేడుక



**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్టు 14:**కొవ్వూరు నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తోట రామకృష్ణకు వైఎస్ఆర్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో అరుదైన అవకాశం దక్కింది. బెంగళూరులోని జకూర్ ఏరోడ్రం వద్ద గురువారం జగనన్న సమక్షంలో పుట్టినరోజు వేడుక జరిగింది. తోట రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా బెంగుళూరులో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జగనన్న శుభాకాంక్షలు తెలియచేసి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సమక్షంలో పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.



# మినర్వా విద్యాసంస్థల్లో రంగురంగుల కృష్ణాష్టమి వేడుకలు







**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగస్టు 14 :** మండలంలోని మినర్వా విద్యాసంస్థల ప్రాంగణం శనివారం గోకుల వాతావరణాన్ని తలపించింది. కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలు విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులను ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం ప్రారంభమైన ఈ వేడుకలు ఉట్లు కొట్టడం, సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సాహభరితంగా సాగాయి. కృష్ణుడి వేషధారణలో 10 మంది ప్రీ–ప్రైమరీ విద్యార్థులు, రాధ వేషధారణలో 15 మంది ప్రైమరీ విద్యార్థులు వేదికపైకి రాగానే హర్షధ్వానాలు మార్మోగాయి. చిన్నారుల అమాయకపు నటన తల్లిదండ్రులను మంత్రముగ్ధులను చేసింది. రంగురంగుల అలంకరణలు, పూలతో తీర్చిదిద్దిన ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఉట్లు కొట్టే సంప్రదాయ క్రీడలో విద్యార్థులు సమూహాలుగా పాల్గొని తమ చురుకుదనాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మట్టపర్తి శ్రీ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ "సంస్కృతి, సంప్రదాయాలను చిన్న వయస్సులోనే పరిచయం చేయడం మా విద్యాసంస్థ లక్ష్యం. ఇలాంటి వేడుకలు పిల్లలలో ఆనందం, వారసత్వంపై అవగాహన పెంచుతాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల కృష్ణ, రాధ వేషధారణను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు వారి ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కుమార్, గఫూర్, శాలిని, శిరీష, రజిత తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం నూతన కార్యవర్గం నియామకం



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 14:**సీతానగరం మండలంలోని వంగలపూడి రైతు సేవ సహకార సంఘం సొసైటీ బ్యాంకు చైర్మన్ గా మద్దిపాటి సుజీ రాజు గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా ముత్యం విజయలక్ష్మి మద్దం శెట్టి వీర వెంకట్రావు చేతుల మీదుగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ సుజీ రాజు మాట్లాడుతూ రైతు సహకార సంఘాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తామన్నారు, బ్యాంకు ద్వారా రైతులకు సకాలంలో రుణాలు అందించేందుకు రైతుల అభివృద్ధికి కృతి చేస్తానన్నారు. అందరూ సహకారంతో సొసైటీ పరిధిలోని రైతులందరికీ అందుబాటులో ఉండి తన పూర్తి సహకారాన్ని అందించడానికి అన్ని విధాలా కృషి చేస్తానని రైతులందరికీ న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గద్దె వెంకటకృష్ణ చౌదరి (నళిని), సర్పంచ్ సంగన చినపోశయ్య, టిడిపి అధ్యక్షుడు గెడ్డం తిమ్మారావు, నీరుకొండ శివ, పెందుర్తి అచ్యుత రామారావు, తదితరులు పాల్గొన్నారు,

# బిజెపి ఆధ్వర్యంలో కాగడాలతో మౌన ర్యాలీ







**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 14:** స్థానిక గడియార స్తంభం సెంటర్లో బిజెపి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో దేశ విభజన భయానక రోజు 1947 ఆగస్టు 14 జరిగిన సంఘటనలు సంబంధించిన ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హర్ ఘర్ తిరంగా జోనల్ ఇన్చార్జ్, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆరోజు లక్షలాదిగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వారి ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ కాగడాలతో మౌన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా ఇంచార్జ్ బండి శ్రీనివాస్, జిల్లా పూర్వపు అధ్యక్షులు యాళ్ల దొరబాబు, పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, ప్రధాన కార్యదర్శులు చీకరమెల్లి శ్రీనివాసరావు,సలాది వీరబాబు, కొప్పనాతి దత్తాత్రేయ, ఇళ్ల సత్యనారాయణ, మోకా వెంకట సుబ్బారావు, ఏఎంసీ డైరెక్టర్ కుడుపూడి సత్యవేణి, అరిగెల నాని, చిట్టూరి రాజేశ్వరి, కుడుపూడి చంద్రశేఖర్, డీవీఎస్ రాజు, కొండేటి జయలక్ష్మి, బొంతు శివాజీ, బొచ్చు ప్రభాకర్, పావులూరి వెంకట్, కొప్పుశెట్టి అనంతలక్ష్మి, రామదాసు, సంసాని రత్నకుమార్,గొవ్వాల సత్య తిరుపతి రావు, పేరా బత్తుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు నేనున్న

**-ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**



**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 14.**పార్టీలో పనిచేసిన కార్యకర్తల కుటుంబాలు ఆపదలో ఉంటే వారికి నేనున్నానని రంపచోడవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవి అన్నారు.మండలంలో ఆమె గురువారం పర్యటించారు.ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ బాజీ హటాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న ఆమె వారి పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం మర్రిగూడెం గ్రామంలో వెన్నుపూస ఆపరేషన్ చేయించుకున్న శ్రీమంతుల సతీష్ భార్య త్రివేణి ని పరామర్శించి భరోసా కల్పంచారు.కార్యక్రమంలో ఆమె వెంట మాజీ ఎంపీ రామయ్య,నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ యాదవ్,తెలుగు యువత అధ్యక్షులు విజయ్ భాస్కర్, మండల ఎన్నికల పరిశీలకులు సుభాష్,మండల ప్రెసిడెంట్ బారపాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన జగ్గంపేట విద్యార్థులు

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 14:** జగ్గంపేట డి ఫిట్నెస్ జిమ్ అధినేత తాండ్రోతు వీర వెంకటరమణ ఆధ్వర్యంలో జగ్గంపేట నుండి గుంటూరులో ఆగస్టు9, 10 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో జగ్గంపేట విద్యార్థులు బి.తేజస్విని గోల్డ్ మెడల్, కె.యేసు రాజు సిల్వర్ మెడల్, బి.నిఖిల్ సాత్విక్, పి.జైపాల్, టీ.వైష్ణవి రజతం సాధించారు. ఈ సందర్బంగా వారిని గురువారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందించారు. వీరిలో గోల్డ్ మెడల్ సాధించిన భాష్యం స్కూల్ విద్యార్థిని బి.తేజస్విని, సిల్వర్ మెడల్ సాధించిన గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థి కే.ఏసు రాజు హర్యానాలో సెప్టెంబర్10 నుండి 14వ తేదీ వరకు జరిగే జాతీయ జూడో పోటీలకు సెలెక్ట్ అవటంతో ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి జాతీయ స్థాయిలో కూడా రాణించాలన్నారు. జగ్గంపేట నుండి అనేక అవార్డులు తీసుకొస్తూ రాష్ట్రస్థాయిలోను జాతీయ స్థాయిలను జూడో పోటీలకు విద్యార్థులను తయారు చేస్తున్న కరాటే మాస్టర్ వెంకటరమణ ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కోచ్ కే సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమ గిరిజన బాలుర పాఠశాలను తనిఖీ చేసిన ఏజెన్సీ డీఈవో




**వై రామవరం,పెన్ పవర్, ఆగస్టు 14:** వై రామవరం మండలం పనసల పాలెం ఆశ్రమ గిరిజన బాలుర పాఠశాలను ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు గురువారం తనిఖీ చేశారు.

ఉపాధ్యాయులు, విద్యార్థులు తప్పనిసరిగా లీవ్ హాజరును, ఆన్లైన్ హాజరును వేయాలని సూచించడం జరిగిందన్నారు. లెసన్ ప్లాన్లు డైరీలు పరిశీలించడమైందన్నారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి తర్ఫీదు ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులకు సూచింటమైందని తెలిపారు. బేస్ లైన్ గ్రేడింగ్ పరిశీలించి డి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులకు 45 రోజులు పాటు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని ఏ గ్రేడ్ లోనికి వచ్చే విధంగా ప్రయత్నం చేయవలెనని ఉపాధ్యాయులకు సూచించడం జరిగిందన్నారు.

## భాష్యం స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 14:** స్థానిక రావులమ్మ నగర్ లోని భాష్యం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులచే ఉట్టుకొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల గోపికమ్మ, శ్రీకృష్ణుని వేషధారణలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఇది హిందువులకు ముఖ్యమైన పండుగని, శ్రీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పండుగను జరుపుకుంటారన్నారు. కృష్ణాష్టమి పండుగ భక్తి, ప్రేమ మరియు ఆధ్యాత్మికతలకు ప్రతీక అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొట్టుకుపోయిన రహదారి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 14:**
అకాల వర్షంతో రహదారి కొట్టుకు పోయింది. బుధవారం రాత్రి ఎక్కువ వర్షం రావడంతో జీలుగుమిల్లి నుండి వంకవారి గూడెం వెళ్లే రహదారి కొట్టుకుపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. చిన్నపాటి వర్షం వచ్చిన ఇక్కడ వేసిన తూములు కొట్టుకుపోయి రహదారి గండిపడుతోంది .నాలుగు సార్లు ఇక్కడే తూములు పెట్టి సదును చేయడం జరిగింది. అయినా పైనుండి ఎక్కువ వరద రావడంతో కొట్టుకుపోవడం జరుగుతుంది. ఈ రహదారి గుండా నిత్యం ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు తిరుగుతుంటాయి. ఇకనైనా ఇక్కడ నాణ్యతతో కల్వర్టు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# జగన్ రెడ్డికి పులివెందుల ప్రజలు తగిన బుద్ధి చెప్పారు

**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 14:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసి ఫలితాల్లో ఘోర ఓటమితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ రెడ్డికి పులివెందుల ప్రజలు తగిన బుద్ధి చెప్పారని జగ్గంపేట జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం జగ్గంపేట టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. 30 సంవత్సరాలుగా ప్రజలను భయభ్రాంతులను చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఎన్నికలు జరగకుండా చేసిన వారికి ప్రజలు స్వేచ్ఛ వాతావరణంలో ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని నెహ్రూ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత ఒకసారి ఎన్నికల్లో పోటీ చేస్తే అప్పుడు జడ్పీటీసి సభ్యుడిగా డాక్టర్ తులసిరెడ్డి గెలిచారని అనంతరం ఎన్నికలు జరగకుండా చేయడం జరిగిందని మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో స్వేచ్ఛగా మహిళలు, ప్రజలు ఓట్లు వేసి జగన్మోహన్ రెడ్డి సొంత అడ్డాలో ఘోరంగా ఓడించారన్నారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని మీ తండ్రి రాజకీయ చతురతలను నేర్చుకోమని నెహ్రూ సూచించారు. పులివెందులలో 685 ఓట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పడడం టిడిపికి 6వేల ఓట్లు పైబడి మెజార్టీతో గెలుపొందారని చంద్రబాబు తన సీనియార్టీ, విజినరీ, పాలనతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, వేములకొండ జోగారావు, ఎర్రబాబు, పిలా మహేష్ ,కర్నాకుల పెద్ద కాపు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి సందర్భంగా వేషధారణ పోటీలు

**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 14:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని మ్యాజిక్ హౌస్ వద్ద భారత్ టాలెంట్ అసోసియేషన్, అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా 10 సంవత్సరాల లోపు చిన్నారుల కోసం కృష్ణుడు, గోపికల వేషధారణ పోటీలు శనివారం (16-08-2025) ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి.

పాల్గొనదలచిన చిన్నారుల పేర్లు 15 శుక్రవారం సాయంత్రం 5 గంటలలోపు 9866372645 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపి నమోదు చేసుకోవాలి. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయబడతాయి.

గ్రామంలోని తల్లిదండ్రులు, చిన్నారులు ఈ ప్రత్యేక వేదికను ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ప్రత్యేక పంచాయతీకై ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన పెద్దాపురం పెద్దలు





**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 14:**పెద్దాపురం గ్రామానికి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రముఖులు స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు,తహసిల్దార్ కే.అజయ్ బాబు లకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా పెద్దాపురం గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ ప్రస్తుతం తమ గ్రామం వెల్లచింతలగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉందన్నారు.కానీ గ్రామంలో 1500 పైబడి ఓటర్లు ఉండగా 2000 పైబడి జనాభా ఉందన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాల,పంచాయతీ ట్యాంకు వంటివి సైతం గ్రామంలో ఉన్నాయన్నారు.కాబట్టి తమకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరారు.గ్రామస్తులకు ఏమైనా సమస్య వస్తే వెల్లచింతలగూడెం పరిగెత్తుకుని వెళ్ళే పరిస్థితి ఉందన్నారు.దీని వల్ల ఎన్నో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు.ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి పెద్దాపురం ను ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కొర్లపాటి అన్నవరం,గన్నిన రామారాయుడు తదితరులు ఉన్నారు.

## నేడు బ్రాంది షాపు క్లోజ్



**వై రామవరం,పెన్ పవర్, ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండలంలో చవిటి దిబ్బల లో ఉన్న బ్రాందీ షాపు నేడు మూతపడనున్నాది. గురువారం రాత్రి పది గంటల నుండి

శనివారం ఉదయం 10 గంటల వరకు బ్రాందీ షాపు మూత పడనున్నాయని ఎక్సైజ్ కానిస్టేబుల్ సన్యాసిరావు తెలిపారు. ఈ విషయమై రంపచోడవరం ఎక్సైజ్ సి ఐ శ్రీధర్ ను ఫోనులో వివరణ కోరగా గురువారం రాత్రి పది గంటల నుండి శనివారం ఉదయం 10 గంటల వరకు బ్రాందీ షాప్ క్లోజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## మోడరన్ స్కూల్లో ముందుగానే కృష్ణాష్టమి వేడుకలు





- అల్లరి చేసిన కృష్ణా.. గోపికలు
- వైభవంగా జరుపుకున్న ఉత్సవం

**రామచంద్రపురం, ఆగస్టు 14 ,పెన్ పవర్:**రామచంద్రపురంలోని మోడరన్ ప్రైమరీ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు రెండు రోజులు ముందుగానే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కూటమి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.చిన్నారులను ఉద్దేశించి మాట్లాడిన వాసంశెట్టి సత్యం, అందరికీ ఎంతో ఇష్టమైన కృష్ణాష్టమి వేడుకలు ముందుగానే జరుపుకోవడంసంతోషకరమన్నారు. కృష్ణుడు, గోపికలు, రాముడు, ఆంజనేయుల వేషధారణలో అలరించిన చిన్నారులతో కాసేపు మమేకమై, వారిని ముద్దాడారు. కృష్ణాష్టమి తనకు ఇష్టమైన పండుగల్లో ఒకటని, దాని ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు.మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి.వి. రావు మాట్లాడుతూ, ప్రపంచానికి భగవద్గీత అనే మహత్తర గ్రంథాన్ని అందించిన శ్రీకృష్ణ భగవానుని జయంతిని విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు.అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ అలరించాయి.ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం వాసంశెట్టి సత్యంను ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఏ. రమాదేవి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వర్లు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా విస్తారంగా వర్షాలు



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 14** :బంగాళాఖాతంలో వాయుగుండం గత రెండు రోజుల కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించినట్లు ఆకాశం మేఘావృతమై ఒక మోస్తారు నుండి భారీగా వర్షాలు కురుస్తున్నాయి.వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి.రహదారులపై ఉన్న గోతుల్లో నీరు చేరి చిన్నపాటి చెరువులా దర్శనమిస్తున్నాయి.గోపాలపురం నుండి దొండపూడి వెళ్లే రహదారి స్థానిక సొసైటీ కార్యాలయం సమీపంలో వర్షం నీరుతో నిండింది.గోతుల్లో ఉన్న బురద నీరు వాహనాల రాకపోకలతో అటుగా వెళ్లే పాదసారులపై పడుతున్నాయి.వర్షం కారణంగా రహదారి మొత్తం చిద్రంగా మారాయి.కొద్ది రోజులు ఎండలు కొద్ది రోజులు ఎడతెరిపి లేకుండా కురిసే వానలు సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయి అని వారు వాపోతున్నారు.ఈ వర్షాలు మరో ఐదు రోజులపాటు ఉండవచ్చని వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

## భయోత్పాతం నుంచి బయటపడ్డ పులివెందుల: సానా సతీష్ బాబు

**జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ చారిత్రాత్మక విజయం**



**కాకినాడ ,ఆగస్టు 14 పెన్ పవర్:**కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సాధించిన విజయాన్ని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు చారిత్రాత్మ కమైనదిగా అభివర్ణించారు.మూడు దశాబ్దాలుగా పులివెందులలో కొనసాగుతున్న అప్రజాస్వామిక విధానాలు, వైఎస్ కుటుంబం ఆధిపత్యం కోసం నడిపిన భయోత్పాతం, ఆరాచకాలకు ప్రజలే ముగింపు పలకడం ఆహ్వానించదగ్గ పరిణామమని తెలిపారు.ఈ జడ్పీటీసీ ఎన్నికలు "చెడుపై మంచి సాధించిన విజయం"గా చరిత్రలో నిలుస్తాయని సానా సతీష్ బాబు పేర్కొన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు, డైనమిక్ నేత నారా లోకేష్ మార్గదర్శ కత్వంలో టీడీపీ భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను అధిగమి స్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఫలితాలు నవ్యాంధ్ర నిర్మాణానికి శుభసంకేతాలని పేర్కొన్న ఆయన, వైయస్సార్సీపీ అభ్యర్థులపై విజయం సాధించిన లతా రెడ్డి, కృష్ణారెడ్డి లకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## హర్,ఘర్,తిరంగ్,కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**-విద్యార్థినులు ఉపాధ్యాయులు బిజెపి నాయకులు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.14:**మండలంలోని వి.ఆర్.పురం రేఖపల్లి తదితర గ్రామాల లో విద్యార్థినులు ఉపాధ్యాయులు బిజెపి మండల నాయకులు గురువారం ప్రధాన రహదారిపై భారత మాతకు జై స్వాతంత్ర్య సమర యోధులకు జై అంటూ ర్యాలీ ద్వారా నినాదాలు చేస్తూ హర్,ఘర్,తిరంగ్, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,బిజెపి,పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి,మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు,జిల్లా మహిళా కార్యదర్శి బొర్రా కామేశ్వరి, బిజెపి నాయకులు ఉయిక రత్తయ్య,కడుపు రాజు,సొంది నాగేశ్వరరావు,వి.ఆర్.పురం హైస్కూల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మ కమలాలకు భక్తులు ప్రత్యేక పూజలు

**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 14 :**హిమాలయాల్లో మాత్రమే వికసించే బ్రహ్మ కమలాలు నల్లజర్ల మండలంలో నేడు దర్శనం ఇస్తున్నాయి.నల్లజర్ల మండలంలోని ఆవు పాడు గ్రామ సర్పంచ్ అచ్యుత సత్యనారాయణ ఇంటి వద్ద నల్లజర్లలో వెల్లంకి రాఘవ గృహం వద్ద బ్రాహ్మ కమలం పువ్వులు వికసించాయి. 12 ఏళ్లకు ఒకసారి మాత్రమే వికసించడం ఈ పువ్వుల యొక్క ప్రత్యేకత.ఆధ్యాత్మికంగా కొందరు వీటిని దైవ సమానంగా భావిస్తారు.అరుదుగా పూసే ఈ బ్రహ్మ కమలాలను చూసిన గ్రామస్తులు పూజలు చేయడం ప్రారంభించారు.ఆ పువ్వులను చూసినా,పూజలు చేసినా పుణ్యం లభిస్తుందని వీరి నమ్మకం.దీంతోటి వాటిని చూడడానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు.



## హర్ ఘర్ తిరంగా యాత్ర



**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 14.**ఆగస్టు 15 సందర్భంగా హర్ ఘర్ తిరంగా యాత్రను మండలంలోని భీమవరం గ్రామంలోని వివేకానంద విద్యాలయం ప్రిన్సిపల్ కే కృష్ణార్జునరావ్ ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించారు.వివేకానంద విద్యాలయం విద్యార్థిని, విద్యార్థులు ప్రధాన రహదారి గుండా జగ్గవరం గ్రామం వరకు ఇంటింటికి జాతీయ జెండాలను కడుతూ భారతమాతకు జై,స్వతంత్ర సమర యోధులకు జేజేలు పలుకుతు హర్ ఘర్ తిరంగ యాత్రను జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్య దర్శి నోముల రామారావు,ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు తుర్లపాటి కృష్ణార్జున రావు,యడ్ల వెంకన్న,గోళ్ళ ప్రదీప్, గేద శ్రీను, హరినాధ్,నందికొండ వెంకట స్వామి గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో భద్రతా చర్యలు, ముందస్తుగా రిలీఫ్ క్యాంపులు సిద్ధం


**- ఆర్డీవో రాణి సుస్మిత**

**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్ట్ 14:**రానున్న రోజుల్లో వర్షాలు, పిడుగులు ఎక్కువగా ఉండే అవకాశం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిడుగులపై ఉన్న అపోహలకు లోనుకాకుండా సురక్షిత చర్యలు తీసుకోవాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత సూచించారు. గురువారం మండల స్థాయి అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఈవో పీఆర్డీలు, ఇతర విభాగాల అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందితో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత మాట్లాడుతూ రానున్న 5 రోజులు సిబ్బంది గ్రామస్థాయిలో 24%ఇ%7 అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో ముంపుకు గురైన ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని, టామ్‌టామ్ ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. గట్లు తెగిన లేదా ముంపు ముప్పు ఉన్న గ్రామాల్లో పునరావాస కేంద్రాలు సిద్ధం చేయబడ్డాయని తెలిపారు. పిడుగుల నుండి రక్షణ కోసం ఇంటి పైభాగంలో మెరుపు రాడ్ (లైట్‌నింగ్ అరెస్టర్) అమర్చడం, పొడవైన చెట్లు లేదా విద్యుత్ స్తంభాల కింద నిలవకుండా ఉండడం, పిడుగు సమయంలో విద్యుత్ పరికరాలను ప్లగ్ నుంచి తీసేయడం, నీటి పైపులు లేదా కుళాయి నీటిని వాడకపోవడం, బయట ఉన్నప్పుడు నేలపై పడుకోకుండా మోకాళ్లపై కూర్చోవడం వంటి చర్యలు పాటించాలని సూచించారు. రిలీఫ్ క్యాంపులు ముంపు ప్రాంతాల వారీగా సిద్ధం చేసినట్లు తెలిపారు.

కొవ్వూరు మండలంలోని మద్దూరులంక జెడ్‌పి హై స్కూల్, చాగల్లు మండలంలోని దారవరం ఎంఎంపీపీ స్కూల్ భవనం, తిమ్మరాజుపాలెం ఎంపీయూపీ స్కూల్, నిడదవోలు మండలంలోని తాళ్లపాలెం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్, రవిమెట్ల ఎంపీ ఎలిమెంటరీ స్కూల్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత విజ్ఞప్తి చేస్తూ ప్రజలను వర్షాలు, పిడుగులు, ముంపు పరిస్థితులలో భయపడకుండా జాగ్రత్తలు పాటిస్తూ సురక్షిత ప్రదేశాల్లో ఉండాలన్నారు.



# అంబాజీపేట సొసైటీ చైర్మన్ గా 'అరిగెల'





**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు 14:**అంబాజీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ గా మాచవరం గ్రామానికి చెందిన అరిగెల సూర్యనారాయణమూర్తి (సూరిబాబు) గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమించిన నేపథ్యంలో అంబాజీపేట సొసైటీ చైర్మన్ గా అరిగెల సూరిబాబు, తొండవరం గ్రామానికి చెందిన పితాని వేమ వెంకట సత్య ప్రసాద్ , వాకలగరువు గ్రామానికి చెందిన ఉందుర్తి సత్యనారాయణలు నియమితులయ్యారు. ఈ మేరకు త్రిసభ్య కమిటీసొసైటీ కార్యాలయంలో రైతు నాయకులు, రైతులు, అభిమానుల మధ్య బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో నియమించిన పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ తో పాటు నాయకులకు, ప్రజాప్రతినిధులకు సూరిబాబు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత కొర్లపాటివారిపాలెం శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని అనంతరం ఊరేగింపుగా సొసైటీ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ త్రిసభ్య కమిటీ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఆప్కాబ్, డిసిసిబి ల సహాయంతో సొసైటీ ద్వారా రైతులకు మరిన్ని ఉత్తమమైన సేవలు అందిస్తామన్నారు. కమిటీ సభ్యులను నాయకులు కార్యకర్తలు దుశ్శాలువాలతో , పూలమాలతో ఘనంగా సత్కరించారు. సొసైటీ సీఈఓ కుంపట్ల అయ్యప్ప నాయుడు అధికారిక నియామక పత్రాన్ని అందజేసి ,తొలి సంతకం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జల వనరుల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, డిసిసిబి జనరల్ మేనేజర్ (రిటైర్డ్) మంచాల ధర్మారావు ,నాయకులు మద్దా చంటి, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, ముత్యాల జమీల్, కొర్లపాటి గోపి, పులిదిండి వీర వెంకట సత్యనారాయణ, సుంకర బాలాజీ, దొమ్మేటి శ్యామ్, కొప్పినీడి ఈశ్వరరావు, దొమ్మేటి సాయికృష్ణ, చిన్నం బాల విజయరావు, కొప్పినీడి సాయి సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు ఉంటే చర్యలు.



కమీషనర్ టివి రంగారావు.

**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 14:** పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం అమలు లో ఉందని ఎవరి వద్దయినా కవర్లు ఉంటే చర్యలు తప్పవని మండపేట పురపాలక సంఘం కమిషనర్ టీవీ రంగారావు హెచ్చరించారు. మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గా రాణి మున్సిపల్ కమిషనర్ టి.వి. రంగారావు ల ఆదేశాల మేరకు మండపేట పురపాలక సంఘ పరిధిలో అన్ని వార్డులలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు సీజ్ చేశారు. కె.పి రోడ్, టౌన్ హాల్ రోడ్ లలో వివిధ కిరాణా షాప్ లు, ఫాన్సీ షాప్ లుపై తనిఖీలు చేశారు. టౌన్ హాల్ రోడ్ లో గల సుమారు 15 షాప్ లు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల లో తనిఖీలు నిర్వహించారు. 12 కేజిల సింగిల్ యూస్ ప్లాస్టిక్ , 10 కేజిలు ప్లాస్టిక్ క్యారి బ్యాగ్స్, 300 ప్యాకెట్లు ప్లాస్టిక్ గ్లాసెస్ పట్టుకుని సీజ్ చేశారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల లో పాడైపోయిన కోడి గుడ్లను గుర్తించి పడేశారు. మొత్తం 15 షాప్ లకు గాను 6 షాప్ ల లో సింగిల్ యూస్ , ప్లాస్టిక్ క్యారి బ్యాగ్సలను గుర్తించారు.రు 2,500 ఫైన్ వసూలు చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు వార్డు శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## మూడు పర్యాయాలు మండపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించిన దివంగత బండారు.



**మండపేట. పెన్ పవర్. ఆగష్టు 14:**రామచంద్రరావు కి పట్టణ కాపు అభ్యుదయ సంఘం నాయకులు అతని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మొదటిగా మండపేట పట్టణం కలువ పువ్వు సెంటర్ లొ తన తండ్రి సుబ్బారావు గారి నుండి సంక్రమించిన కాఫీ హొటల్ తో వ్యాపారం ప్రారంభించిన బండారు రామచంద్రరావు లాడ్జి నిర్వహించారని కాపు అభ్యుదయ సంఘం నాయకులు జిన్నూరి సాయిబాబు పేర్కొన్నారు.పట్టణంలో ప్రముఖ వ్యాపారిగా దిన దీనాభివృద్ధి చెందారని జిన్నూరి సాయిబాబు కొనియాడారు. దివంగత తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు వి వి ఎస్ ఎస్ చౌదరి, వల్లూరి నారాయణ రావు ల తో సత్సంబంధాలు కలిగిన బండారు రామచంద్రరావు ప్రస్తుత ఎమ్ ఎల్ ఏ వేగుళ్ల జోగేశ్వరరావు తోను విడదీయరాని సంబంధం ఉందని వివరించారు. పట్టణ కాపు అభ్యుదయ సంఘం నాయకులు గా, హొటల్స్ సంక్షేమ సంఘం నాయకునిగా విశేష సేవలు అందించిన రామచంద్రరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. జున్ను సాయిబాబా .మెండు బాపిరాజు. వాదా ప్రసాద్. పడాల పూస. దూలం నాగు. వంకల రాంబాబు. జొన్న పల్లి సూరరావు. అధికారి శీను. గనిశెట్టి శ్రీనివాస్. వరే సత్యనారాయణ. తణుకు అశోక్. కుప్పి రెడ్డి కిట్టయ్య ప్రజలు పాల్గొన్నారు

# పులివెందుల గడ్డపై టీడీపీ జెండా.

ఎమ్మెల్యే వేగుళ్ళ హర్షం.

**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 14 :**ఒక్క ఉప ఎన్నిక తో పులివెందుల కోట బద్దలైందనీ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. దశాబ్దాల బానిస సంకెళ్లను తెంచేసి పులివెందుల గడ్డపై టీడీపీ జెండా ఎగిరిందని హర్షం వ్యక్తం చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా రాకపోవడం చూస్తే అక్కడ వైసీపీ అరాచకానికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు అని వ్యాఖ్యానించారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందే పులివెందుల ప్రజలకి స్వేచ్ఛ



వచ్చిందని ఎమ్మెల్యే వేగుళ్ళ అభిప్రాయపడ్డారు.

# కుందూరులో ఇండీ-గాప్ పొలం బడి కార్యక్రమం.



**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 14:**కె గంగవరం మండలం కుందూరు గ్రామంలో గురువారం ఇండీ-గాప్ పొలం బడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం ఈ పొలం బడి ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ లబ్ది పొందని అర్హత గల రైతులు ఆగస్టు 20లోపు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మండల మాస్టర్ ట్రైనర్ బాబూరావు మాట్లాడుతూ, ద్రవజీవామృతం తయారీ ద్వారా భూమికి పుష్కలమైన పోషకాలు అందించడంతో పాటు చీడపీడల ఉధృతిని తగ్గించవచ్చని వివరించారు. కార్యక్రమంలో కుందూరు సొసైటీ చైర్మన్ జగతా రమణ, బాబీ, సురేష్, నాయుడు, విఏఏ రేవతి, ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# పర్యాటక అవార్డులు కు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా పర్యాటక అధికారి అన్వర్

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 14:**ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక దినోత్సవం -2025 పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వార్షిక పర్యా టక విశిష్టత అవార్డులు ప్రధానం చేస్తుందని జిల్లా పర్యాటక శాఖ అధికారి బి అన్వర్ హుస్సేన్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు.2024-25 ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అథారిటీ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వార్షిక పర్యాటక విశిష్టత అవార్డులు (2024-25)" కొరకు, పర్యాటక, ప్రయాణ రంగంలోని వివిధ విభాగాలలో, వ్యక్తులు, సంస్థలు, సంబంధిత పర్యాటక విభాగాల నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందన్నారు.

ఎంపికైనవారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వార్షిక పర్యాటక విశిష్టత అవార్డులు 2024- 25 కోసం నామినేట్ చేయ బడతారన్నారు.దరఖాస్తు ఫారమ్ పూర్తి మార్గదర్శకాలను దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ సెప్టెంబర్ ఒకటవ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు పూరించిన దరఖా స్తులు పోస్టు ద్వారా (ఆఫ్లైన్) లేదా వ్యక్తిగతంగా లేదా అధికృత ప్రతినిధుల ద్వారా సమర్పించవచ్చు నన్నారు.కవరుపై తప్పనిసరిగా అవార్డు పేరు అని వ్రాయాలన్నారు.పూర్తి

వివరములకు ఈ క్రింది నంబర్లకు సంప్రదించగలరు. బి. అన్వర్ హుస్సేన్, పర్యాటక సమాచార అధికారి పేర్కొన్నారు,డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 91217 25757 సెల్ నెంబర్ నందు, కె.సురేశ్ కుమార్, జూని యర్ అకౌంటెంట్ - 7036530828 నందు సంప్రదించాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులు

పంపవలసిన చిరునామా ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆంధ్ర ప్రదేశ్ టూరిజ%శీ% అథారిటీ , ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ - 520007 పంపాలని ఆయన ప్రకటనలో తెలిపారు.



# రైతులు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి.





**కిర్లంపూడి,పెన్ పవర్,ఆగస్టు 14:** రైతులు బ్యాంకు రుణాలను సద్విని చేసుకోవాలని నాబార్డ్ డిడిఎం డాక్టర్ వై సోమనాయుడు అన్నారు. కిర్లంపూడి మండలం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, బూరుగుపూడి శాఖ, బ్రాంచ్ మేనేజర్ బాలప్రభాకర్ అధ్యక్షుతన ,నా బార్డ్ డీడీఎం డాక్టర్ వై సోమనాయుడు సారథ్యంలో శ్రీసత్య ఆగ్రో సిహెచసి గ్రూప్ రైతులకు కిసాన్ డ్రోన్ పంపిణీ చేసారు. సుమారు 9 లక్షల 80వేల రూపాయలు విలువ చేసే కిసాన్ డ్రోన్ ను 80శాతం ప్రభుత్వ సబ్సిడితో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, బూరుగుపూడి శాఖ, వ్యవసాయ శాఖ సహకారంతో అందించింది.నూతన వ్యవసాయ యాంత్రీకరణతో రైతులు ముందుకు సాగాలని ఈ సందర్బంగా నా బార్డ్ డీడీఎం డాక్టర్ వై సోమ నాయుడు అన్నారు. పాడి పశువులకు సంబంధించి డైరీ రంగాల్లో కూడా రైతులకు కొత్త స్కీములు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.బ్యాంకు రీజినల్ మేనేజర్ గంట శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బ్యాంకు అన్ని రకముల వ్యవసాయ ,గృహ,వాణిజ్య ఋణాలతోపాటు సోలార్ సబ్సిడీ ఋణములు ఇస్తుందని,ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజినల్ స్టాఫ్ ఎం కెఎస్ శంకర్,మాధురి దేవి,కిర్లంపూడి వ్యవసాయ అధికారిణి నాగం సుధామాధురి ఏఈఓ ఆకుల సురేష్, పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో పట్టుబడ్డ మైనర్ తండ్రికి కౌన్సిలింగ్

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 14** :రవాణాశాఖ తనిఖీల్లో మైనర్లు పట్టుబడితే తదుపరి చర్యలకు తల్లితండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తనిఖీల్లో మోటార్ బైక్ నడుపుతూ పట్టుబడిన మైనర్ తండ్రిని కార్యాలయానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.



18 సం:లు పూర్తయిన తరువాతనే డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని, హెల్మెట్ ధరించి మోటార్ బైక్ నడపాలని, రహదారి భద్రత విషయంలో పిల్లల పూర్తి బాధ్యత తల్లితండ్రులదేనని డిటీఓ పేర్కొన్నారు. తనిఖీల్లో మైనర్ పట్టుబడితే కోర్టు కి ప్రాసిక్యూషన్ పెడతామని తద్వారా తండ్రి శిక్షకు గురి అవుతాడని హెచ్చరించారు. రహదారిభద్రత ఉల్లంఘన ఉపేక్షించేది లేదని కఠినచర్యలు తప్పవని డిటీఓ హెచ్చరించారు.కౌన్సిలింగ్ లో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ రవికుమార్,జ్యోతి సురేష్ , కౌశిక్ పాల్గొన్నారు.

# ఆదివాసీలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

**వై రామవరం,పెన్ పవర్, ఆగస్టు 14 :** ఆదివాసీలపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని భారత ఆదివాసి పార్టీ రంపచోడవరం ఇన్చార్జి మద్దిటి అంజిరెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు స్పష్టమైన హామీ ఇవ్వలేదన్నారు. జీవో నెంబర్ 3 స్థానంలో వేరొక జీవో తీసుకువస్తామన్నారు కానీ స్పష్టమైన హామీ ఇవ్వలేదన్నారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో ముంపు మండలాలు ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తామన్న హామీ ఇవ్వలేదన్నారు. ఏజెన్సీలో 10 ఎకరాలు భూమి దాటి ఉంటే రేషన్ కార్డు, పింఛన్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు ఉంటే వారి యొక్క తల్లిదండ్రుల కార్డులను తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే అగ్రవర్ణాల పార్టీలకు తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందన్నారు.

# శ్రీ సిద్ధార్థ కళాశాలలో వినూత్న రీతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 14.**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మండల పరిధి అంగరలోని శ్రీసిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు 79వ ఆకారంలో నిలుచుని విశేషంగా ఆకట్టుకున్నారు. జాతీయ జెండాను చేతపట్టి భారత్‌మాతాకి జై అంటూ నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ వాకా పరమేశ్వర, చైర్మన్ డాక్టర్ వి.దివ్యశేఖర్, కరస్పాండెంట్ వాకా రాజా మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ నాయకుల లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ప్రపంచ పటంలో అగ్రభాగాన దేశాన్ని నిలిపే లక్ష్యంతో విద్యార్థులు శ్రమించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ, కె.సాయిరామ్,నామాల శ్రీనివాస్,తోరంఅంగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ప్రయాణానికి అనుమతించే బస్సులు



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 14** :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు"స్త్రీ శక్తి పథకము"లో భాగముగా బాలికలు,మహిళలకు,ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం..(ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎక్కడ నుండి ఎక్కడికైనా) కానీ ఈ నెల 15 న ముఖ్యమంత్రి చంద్రబాబుచే సాయంత్రం 5 గంటలకు ప్రారంభించబడును.

ఉచిత బస్సు ప్రయాణంను అనుమతించు బస్సులు:

1.పల్లెవెలుగు
2.అల్ట్రా పల్లెవెలుగు.
3.ఎక్స్ ప్రెస్
4.సిటీ ఆర్డినరీ
5.మెట్రో ఎక్స్ ప్రెస్ మాత్రమే.. అనుమతించబడును.

కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం వారిచే జారిచేయబడిన ఏదైనా గుర్తింపు కార్డ్ ను చూపించాలి.జిల్లాలో 183 బస్సులలో, 66 రూట్లలో, 1288 ట్రిప్పులు అందుబాటులోకి రానున్నాయి.అర్హులైన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్టీపీ రాఘవ కుమార్ కోరారు..

# ప్రజాసేవే లక్ష్యం, చింతూరు టిడిపి కొత్త మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్

**జనసేన నేతల ఘన సన్మానం**


**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 14:**చింతూరు రాజకీయ రంగంలో కొత్త ఊపిరి నింపే నాయకుడిగా వెలుగొందుతున్న జమాల్ ఖాన్ ఇటీవల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రజాసేవ పట్ల అంకితభావం, సమాజంలోని అన్ని వర్గాలను సమానంగా గౌరవించే స్వభావం, సమస్యల పరిష్కారంలో దూకుడు, ఈ గుణాలన్నీ ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో, జనసేన పార్టీ ప్రముఖ నాయకులు జమాల్ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడివి రాజు, తీగల రవి, పయ్యాల నాగేశ్వరరావు, బేడే సతీష్, ఎం సతీష్, నాగార్జున, ప్రవీణ్ (కప్పు), సమీర్ పాల్గొన్నారు. నాయకులు శాలువా కప్పి సన్మానించారు. భవిష్యత్ రాజకీయ ప్రయాణంలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




జమాల్ ఖాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల విశ్వాసం నా పెద్ద బలం. పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ, కూటమి బలపరిచి, చింతూరు అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు. ఆయన నాయకత్వంలో టిడిపి, జనసేన కూటమి మరింత బలోపేతం అవుతుందనే నమ్మకం స్థానిక నాయకులు వ్యక్తం చేశారు. ప్రజల మనసుల్లో విశ్వాసం నింపే మాటతీరు, సమస్యలపై చురుకైన స్పందన, అందరికీ అందుబాటులో ఉండే స్వభావం, ఇవన్నీ జమాల్ ఖాన్ ని రాజకీయాల్లోనే కాదు, సామాజిక రంగంలో కూడా ఆదర్శంగా నిలిపాయి.

# అంగరంగ వైభవంగా పాసాలమ్మ తల్లి జాతర మహోత్సవం.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 14:**కిర్లంపూడి మండలం పాలెం గ్రామంలో గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పాసాలమ్మ తల్లి జాతర మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహిచారు. ఈ జాతర మహోత్సవానికి ముఖ్య అతిధిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమేష్ పాసలమ్మఅమ్మ వారిని దర్శించుకుని నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రమేష్ కి వేద పండితులు తీర్ధ ప్రసాదలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాలెం బాబీ, అడబాల కొండబాబు, అడబాల భద్రం, రాపెటీ బాలకృష్ణ, గరపాటి సత్యనారాయణ, కరణం సాయి మణికంఠ, కాయల మణికంఠ, కొలమూరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు

# పులివెందుల జెడ్పిటిసి ఎన్నికల్లో వైసీపీకి షాక్ - ఓటర్ల తీర్పు

- జగన్‌కు చెంపపెట్టు
- 'పులివెందుల సింహం గ్రామ సింహం
- పులి నేడు పిల్లి' అని మంత్రి సుభాష్ ఎద్దేవా

**రామచంద్రపురం,ఆగస్టు 14 ,పెన్ పవర్:**పులివెందుల జెడ్పిటిసి ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి పాలవడం సీఎం వైఎస్ జగన్‌కు ప్రజలు ఇచ్చిన పెద్ద గుణపాఠమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం ద్రాక్షారామంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ పలు చమత్కారాలు, విమర్శలు గుప్పించారు. పులివెందులలో వైసీపీ పరాభవం, ఆ పార్టీపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు స్పష్టమైన ఉదాహరణ అని మంత్రి పేర్కొన్నారు. "పులివెందుల సింహం నేడు గ్రామ సింహం అయింది%ౌ% పులివెందుల పులి నేడు పిల్లి అయిపోయింది" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "కొడాలి నాని నాడు 'వై నాట్ కుప్పం' అన్నాడు%ౌ% ఇప్పుడు 'వై నాట్ పులివెందుల' సమయం వచ్చింది" అని చమత్కరించారు.

ఈ ఎన్నికల్లో వైసీపీ డిపాజిట్ కూడా దక్కించుకోలేదని, మాట మాటకూ "అధికారుల బట్టలు ఊడదీస్తా" అన్న జగన్‌కు, పులివెందుల ఓటర్లు బట్టలు ఊడదీసినట్టుగా తీర్పు ఇచ్చారని ఎద్దేవా చేశారు. జగన్ పరిస్థితి "పిజీ" (పట్టుబట్టి జారిపోవడం) లా ఉందని, ఈ వ్యాఖ్యకు బలంగా నిలిచేలా బట్టలు ఊడదీసిన బొమ్మను మీడియా ముందు ప్రదర్శించారు."ఒక రకంగా చెప్పాలంటే, పులివెందులలో వైసీపీ రాజకీయ ఆత్మహత్య చేసుకుంది" అని వ్యాఖ్యానించిన మంత్రి సుభాష్, ఇప్పటికైనా జగన్ మరియు వైసీపీ తమ తీరు మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా డిపాజిట్ కోల్పోవడం ఖాయమని హెచ్చరించారు. గత ఎన్నికల్లో 151 సీట్లు గెలుచుకున్న అహంకారంతో ప్రజా సంక్షేమాన్ని విస్మరించి రెచ్చిపోయారని, సైకో, ఉన్మాది ధోరణితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో కుంగదీసారని మండిపడ్డారు.నారా లోకేష్‌పై చేసిన విమర్శలతో జగన్ చిన్న చూపు చూపించారని, ఇప్పుడు అదే లోకేష్ పట్ల భయంతో నిప్పులా ఉన్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ భవిష్యత్తులో మరింత దిగజారుతుందని, ప్రజాస్వామ్య విలువలు పాటించకపోతే ప్రజల ఆగ్రహానికి గురవుతారని మంత్రి హెచ్చరించారు.ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కోట తాతబ్బాయి, కొల్లు హనుమంతు చౌదరి, చవ్వాకుల డాక్టర్ బాబు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో విభజన విభాషిక స్మృతి దివస్








**అమలాపురం ఆగస్టు 14 ,పెన్ పవర్:**:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్ అధ్యక్షతన భాజపా కేంద్ర, రాష్ట్ర పిలుపుమేరకు విభజన విభాషిక స్మృతి దివస్ సందర్భంగా ర్యాలీ కార్యక్రమం అమలాపురం పట్టణం నందు రాయల్ జూనియర్ కళాశాల నుండి ఎర్రవంతన వద్ద స్వామి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం విద్యార్థులకు భారతదేశం నుండి పాకిస్తాన్ విభజించబడినప్పుడు హిందువులపై జరిగిన ఆకృత్యాలు, నరమేధాన్ని విద్యార్థులకు,యువతకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన భాజపా రాష్ట్ర నాయకులు యాళ్ళ దొరబాబు వివరించారు.ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం,వల్లూరి గంగాధర్,మోకా వెంకట సుబ్బారావు,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు జగతా శాంతి మహిళా మోర్చా నాయకురాలు దొంగ గంగ భవాని యువ మోర్చా నాయకుడు గణాల సాయి కళాశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్, కుమార్, కళాశాల సిబ్బంది యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాలతో సీఎం వీసీ







**హాజరైన జేసీ రాహుల్ మీనా**

**కాకినాడపెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,ఆగస్టు 14:**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల సాగునీటి సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో సాగునీటి కాలువల నిర్వహణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.కాకి నాడ కలెక్టరేట్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,ఇరిగేషన్ అధికారులు, జిల్లాలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు, ప్రాజెక్టు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేయాలని, సాగునీటి సంఘాలు మరియు రైతులు కలిసి కాలువల పరిరక్షణలో భాగస్వామ్యం వహించాలని సూచించారు.భూగర్భ జలాల పరిమాణం పెంచేందుకు అవసరమైన చర్యలను తక్షణం అమలు చేయాలని ఆదేశించారు. వీసీలో పంపా రిజర్వాయర్ చైర్మన్ చందు, ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ బి. వీరవెంకట నాగేశ్వరరావు,గోదావరి ఈస్టర్న్ డెల్టా చైర్మన్ ఎం. సునీల్ కుమార్, ఆయా ప్రాజెక్టు డీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఇరిగేషన్ ఈఈ శేషగిరి రావు, డీఈ రవికుమార్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ తదితరులు హాజరయ్యారు.



# కేకే రాజును మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి శ్రేణులు




**గాజువాక పెన్ పవర్ , ఆగస్టు 14**:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేకే రాజును మర్యాదపూర్వకంగా కలిశారు . గాజువాక నియోజవర్గంలో ఉన్న జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కమిటీలో ప్రాధాన్యత కల్పించి పార్టీలో కష్టపడి పనిచేసే ఎస్సీ సెల్ కార్యకర్తలకు మహిళా సోదరీమణులందరికీ సంపర్తి స్థానం కల్పించాలని ఎవరైతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలో పనిచేస్తున్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫస్ట్ నుండి పార్టీలో పని చేస్తున్నారో వారికి జిల్లా కమిటీ లోనే రాష్ట్ర కమిటీ లోనే గాజువాక నియోజకవర్గం లో కమిటీలో ప్రాధాన్యత కల్పించాలని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిం దన్నారు

ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న మారేడుపూడి పరదేశి, గంగులూరు రోజా రాణి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటారావు , టేకేటి శ్రీను ,ఇంటికి బిల్లి ప్రకాష్ , పెద్దాడ ప్రసాద్ , ఎలబిల్లి శంకర్రావు, ఈదలపాక మంగరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతు సంబరం ర్యాలీ లో పాల్గున్న ఎమ్మెల్యే, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు.



**చోడవరం పెన్ పవర్ ఆగష్టు 14:**చోడవరం నియోజికవర్గంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్రం సాయంతో వ్యవసాయంలో పెట్టుబడికి తొలివిడత సాయం కింద రైతులు అకౌంట్లో నేరుగా డబ్బులు పడినందున కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కొత్తూరు జంక్షన్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు నిర్వహించిన రైతు సంబరం సభలో ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు మరియు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటా గంగాధర్ మరియు నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొని రైతు రథం ట్రాక్టర్లు మీద పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పెట్టుబడి సాయం పంట అమ్మకం వరకు అండగా నిలుస్తుంది అని వ్యవసాయంలో టెక్నాలజీని ప్రవేశపెట్టి మరింత సులభతరం చేస్తూ%ౌ%. గత ప్రభుత్వంలో కేవలం రూ.13,500 ఇస్తే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనలో కూటమి ప్రభుత్వం రైతులకు ప్రతి సంవత్సరం రూ.20 వేల సాయం అందిస్తోంది అని తెలియజేశారు

# డ్యూటీలకు దుమ్మా కొడుతూ. వినూత్న పద్ధతిలో ఫేషియల్ అటెండెన్స్ ( ముఖ హాజరు ) వేసుకుంటున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.

**ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.**





పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 14: పెదబయలు, చింతపల్లి, జిమాడుగుల (బంధ వీధి) పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న, అధికారులు కొత్త టెక్నాలజీ ట్రైనింగ్ విద్యార్థులతో ఫేషియల్ అటెండెన్స్ వేయిస్తూ డ్యూటీ కి రాకుండా అన్నా రెండు వీడియోలు వైరల్ అయిన సంగతి విధితమే.ఇది వాస్తవానికి పశుసంవర్ధక శాఖ అధికారులు డ్యూటీలకి ఎగనామం పెడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మోసం చేస్తూ డ్యూటీ కి హాజరైనట్లుగా వినూత్న పద్ధతిలో ఫేషియల్ అటెండెన్స్ (ముఖ హాజరు) వేసుకుంటున్న పెదబయలు, చింతపల్లి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మరియు జి మాడుగుల మండలం బంధ వీధి %బూూూ% గా పని చేస్తూ గత మూడు వారాల క్రితం ట్రాన్స్ఫర్ వెళ్లిన అధికారి. మరియు పెదబయలు క్రింది స్థాయి ఉద్యోగి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: పెదబయలు, చింతపల్లి, జిమాడుగుల (బంధ వీధి) పశు సంహార్ధక శాఖలో పనిచేస్తున్న అధికారులు విధులకు దుమ్మా కొడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మోసం చేస్తూ ట్రైనింగ్ విద్యార్థులతో ఫేషియల్ అటెండెన్స్ (ముఖ హాజరు ) వేస్తూ తమ డ్యూటీలకు ఎగనామం పెడుతూ, నెలకు ఒక రోజు చుట్టం చూపు కోసం ఆఫీసుకు కనబడుతున్న అలాంటి అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లాస్థాయి అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగానే కొంతమంది అధికారులు ఇలాంటి కొత్త పద్ధతుల్లో దారులు వెతుక్కుంటూ ప్రజలకు మోసం చేస్తున్నారని వారు మండిపడ్డారు.

# ప్రజలకు అన్ని సౌకర్యాలతో కూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి రానుంది...



- **రోగులపట్ల వైద్యులు గాని, వైద్య సిబ్బంది గాని, మరే ఇతర సిబ్బంది గానీ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..**
- **రోగులకు లిఫ్ట్ సేవలు సక్రంగా అందించని ఎలక్ట్రిషన్ ను వెంటనే తొలగించాలి...**
- **పార్వతిపురం జిల్లా ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ..**

**కురుపాం/ పార్వతీపురం, పెన్ పవర్, ఆగస్టు -14,** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో అన్ని వసతులు, పూర్తిస్థాయి సౌకర్యాలు, ఆధునికరణమైన మిషనరీతో కూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ రోగులకు అందుబాటులోకి రానుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా ప్రాంతీయ హాస్పిటల్ ను ఎమ్మెల్యే విజయచంద్ర ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై రోగుల బంధువులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రోగులను లిఫ్ట్ పై సక్రమంగా తీసుకెళ్లడం లేదని, మెట్ల పైనుంచి నడిచి వెళ్లాల్సి వస్తుందని కొంతమంది చెప్పడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్ట్ సక్రమంగా పనిచేయకపోవడంతో ఆస్పత్రి ఎలక్ట్రిషన్ ను పిలిపించి ఆయనను ప్రశ్నించారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నకు సమాధానం సక్రంగా చెప్పకపోవడంతో ఆయనపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ ఆసుపత్రిని నేను నాలుగైదు సార్లు పరిశీలించానని, రోగులను లిఫ్టో ఎక్కించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, లిఫ్ట్ రిపేర్ జరిగితే బాగు చేయాల్సిన బాధ్యత ఎలక్ట్రిషన్ కు ఉందని, ఇంత నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని, ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. రోగుల పట్ల నిర్లక్ష్య వహించిన ఈ ఎలక్ట్రిషన్ ను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను సూచించారు. రోగులపట్ల వైద్యులు గాని, వైద్య సిబ్బంది గాని, మరే ఇతర సిబ్బంది గానీ నిర్లక్ష్యం ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాకు, నియోజవర్గానికి ముఖ్యంగా రెండు ప్రధాన అవసరాలు ఉన్నాయని, ఒకటి విద్య, రెండు వైద్యం, ఈ రెండింటి పైన కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. పార్వతిపురం ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స నుండి సర్జరీ వరకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీనికి సంబంధించి ఇప్పటికే వైద్యుల పనితీరు, సిబ్బంది పనితీరుపై ప్రత్యేకమైన పరిశీలన జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈరోజు ఈ ఆసుపత్రి పరిశీలన చేయడం జరిగిందన్నారు. రోగులపట్ల వైద్యులు గాని, వైద్య సిబ్బంది గాని ఎటువంటి నిర్లక్ష్యం వహించిన శాఖా పరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. ఎలాంటి ఎమర్జెన్సీ రోగులను కూడా పార్వతీపురం నుంచి విజయనగరం, విశాఖపట్నం ఆసుపత్రులకు రిఫరల్ చేయకుండా అన్ని రకాల వైద్య సదుపాయాలు, చికిత్సలు చేయడం కోసమే ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందన్నారు. నూతన భవనం అన్ని ఆధునీకరణ వసతులతో నిర్మించడం జరుగుతుందని, పాత భవనం చిన్న చిన్న వైద్య సదుపాయాల కోసం వాడటం జరుగుతుందని అన్నారు. త్వరలోనే మల్టీస్పెషల్టి హాస్పిటల్ అందుబాటులోకి రానునదన్నారు. ఎమ్మెల్యేతో పాటు మన్యం జిల్లా ప్రాంతీయ ఆసుపత్రి వైద్య అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు ఉన్నారు.



# గుమ్మిరేవుల,దారకొండ సచివాలయాలను సందర్శించిన తహసిల్దారు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 14:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు గుమ్మిరేవుల పంచాయతీ మరియు దారకొండ పంచాయితీ సచివాలయాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ ప్రజలతో పాటు సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్నదాత సుఖీభవ,ఆర్ఓఎఫ్ఆర్ డేటా కలెక్షన్, సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్,మ్యుటేషన్ తదితర ప్రభుత్వ సర్వీసులపై సమగ్రంగా పరిశీలించి, సర్వీసుల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా వినిపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గుమ్మిరేవుల పంచాయతీ సర్పంచ్ కమలమ్మ ,సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ పర్యటన స్థానికంగా సానుకూల స్పందన పొందింది.

# రెండు కిలోమీటర్ల మేర 900 అడుగుల



- **బారీ జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా ర్యాలి**
- **డిప్యూటి మేయర్ గోవిందరెడ్డి**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 14 :** పెదగంట్యాడ మండలం అధ్యక్షురాలు శ్రీమతి వరలక్ష్మి మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు ముసలయ్య ఆధ్వర్యంలో జరిగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ముఖ్య అతిధిగా డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు , స్థానిక కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మీ బాయి ,బిజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు , పొలిమేర శ్రీనివాస్ , కృష్ణంరాజు ,సోంబాబు ,పేర్ల సత్యారావు , గూటూరు శంకరరావు ,నాగేశ్వరరావు ,బాటా శ్రీను తదితరులు పాల్గొన్నారు. 900 అడుగుల జాతీయ జెండా తో విద్యార్థులతో కలసి భారత్ మాత కి జై అంటూ నినాదాలు చేస్తూ రెండు కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నడుపూరు హైస్కూలు హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ,పెదగంట్యాడ తహసీల్దార్ మరియు కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# జంతు వధ శాలలు తెరిచిన యెడల కఠిన చర్యలు



- **ఆగస్టు 15, 16 వ తేదీన మాంసం దుకాణాలకు సెలవు .**
- **జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.ఎస్ నరేష్ కుమార్ .**

**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఆగస్టు 14 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని మాంసం దుఖాణాలకు నేడు అనగా 2025 ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్స వం , అలాగే శనివారం ఆగస్టు 16 కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా మాంసం , చికెన్, చేపలు మొదలైన దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్గర్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా గురువారం తెలియజేశారు.ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం, అలాగే శనివారం ఆగస్టు 16 కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా నగరంలో వేటమాసం, కోడి మాంసం, చేపలు, రొయ్యలు మొదలైన దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనందున సంబంధిత దుఖాణాలు, జంతు వధశాలలు మూసివేయా లని, అతిక్రమించి మాంసపు దుకాణదారులు ఎవరైనా తమ దుకాణాలను తెరిచి మాంసము, చేపలు, రొయ్యలు విక్రయించిన , జంతు వధ శాలలు తెరిచిన యెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగునని ప్రధాన వైద్యాధికారి తెలియజేశారు.

# లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలు

- **దృశ్య జాగ్రత్త, అప్రమత్తంగా ఉండండి.**
- **వర్షాలు పొంచి ఉన్నాయి. అధికారులు ముందస్తు చర్యల కు సిద్ధం కండి.**
- **జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ .**

**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఆగస్టు 14. :** విశాఖలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున జీవీఎంసీ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాల ని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను గురువారం ఆదేశించడమైనదని పత్రికా ప్రకటన ద్వారా ఆయన తెలియజేశారు. అలాగే లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలు వర్షాలు పడుతున్న దృశ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

జోనల్ స్థాయిలో లోతట్టు, కొండవాలు ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో వర్షాలు వలన కలిగే ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించడమైనదని కమీషనర్ తెలిపారు. అధికారులు అన్ని సామాజిక భవనాలను తనిఖీలు నిర్వహించి అందులో గల సదుపాయాలను సిద్దంగా ఉంచాలని, శిథిలావస్థలో నున్న భవనాలలో ప్రజలు లేకుండా చూడాలని ఆదేశించారు. నగర పరిధిలో అన్ని మేన్ హోల్స్ ను సురక్షిత మూతలతో కప్పి ఉండే విధంగా చూడాలని, ప్రజల తాగునీటికి ఎటువంటి అంతరాయము కలగకుండా చూడాలని, నీరు కలుషితం జరక్కుండా నాణ్యత పరీక్షలు క్రమము తప్పకుండా నిర్వహించి ప్రజలకు తాగునీరు అందించాలని ఆదేశించారు. వీధి దీపాలు నిర్వహణ తోపాటు వాటి లోపాలను సరిదిద్ది అన్ని వీధి దీపాలు వెలిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. కొండవాలు ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేటప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియపరచి వారి సహకారం తీసుకోవాలని సూచించారు. వర్షాలు, గాలుల వలన చెట్లు కూలే ప్రమాదం ఉన్నందున కూలిన చెట్లను వెనువెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని, ఎండిన లేదా బలహీనంగా ఉన్న చెట్లనుతొలగించాలని ఉద్యానవన అధికారుల ను ఆదేశించారు. అనధికార పాత పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. కాలువల లో పూడికలు లేకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. అన్ని జోనల్ స్థాయి అధికారులు జోనల్ కంట్రోల్ రూమ్స్ లో 24 గంటలు అప్రమ త్తతతో విధులు నిర్వహించాలని , అత్యవసర పరిస్థితిలో జివిఎంసి సిటీ ఆపరేషన్ సెంటర్ ను సమాచార కేంద్రంగా వినియోగించుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించడమైనద న్నారు. నగర ప్రజలు వర్షాలు పడుతున్న సమయంలో విధ్యుత్ స్థంబాల వద్ద, చెట్ల క్రింద, పాత భవనాల వద్ద, హోర్డింగులు వద్ద , విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో ఉండరాదని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని,అధికారులు సూచించిన ప్రదేశాలలో ఉండాలని కమీషనర్ ప్రజలకు సూచించారు.



# మర్రిపాలెం మహిళ డిగ్రీ కళాశాల లో "హర్ ఘర్ తిరంగా"



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 14 :** మండలంలోని మర్రిపాలెంప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో కమిషనరేట్ ఆఫ్ కాలిజియేట్ ఎడ్యుకేషన్ ( సీసీఈ ) వారి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ "ఎన్.ఎస్.ఎస్" అధ్వర్యం లో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ జెండాని చేపట్టి మర్రిపాలేం గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 15 న జరుపుకోనున్న 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాటలు పోటీలు,వక్తృత్వపోటీలు, డ్రాయింగ్ పోటీలు, వ్యాసరచన, పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వికెట్ మహాలక్ష్మి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థునులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ




**పాడేరు, పెన్ పవర్,ఆగస్టు 14:** పులివెందుల ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలపై కూటమి ప్రభుత్వం పై సవాల్ చేసిన పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

పులివెందుల నియోజకవర్గం లో పులివెందుల, ఒంటిమిట్ట లో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అరాచకాలు చేసి ప్రజాస్వామ్యం ఖూనీ చేసిందని పాడేరు ఎమ్మెల్యే సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు అన్నారు,

2024 ఎన్నికల్లో నాలుగు పార్టీలు పొత్తులు పెట్టుకుని వచ్చిన 65 వేల మెజారిటీతో గెలిచిన నియోజకవర్గం లో టీడీపీ గెలిచింది అంటే దేశంలో ఎవ్వరు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు,

ఎన్నికలు మొత్తం రాజ్యాంగానికి విరుద్ధంగా జరిపించి వైఎస్ఆర్సీపీ జగన్మోహన్ రెడ్డి కంచుకోటలో పోలీసులకు అడ్డంపెట్టుకుని గుండాలతో వైసీపీ నాయకులు ఏజెంట్లపై దాడి జరిపించి దౌర్జన్యం చేసి విచ్చలవిడిగా దొంగ ఓట్లు వేయించి ఇప్పుడు పులివెందులలో గెలుపు పొందం అని టీడీపీ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు, చంద్రబాబు నాయుడు కి కనీసం సిగ్గుండాలని అన్నారు, మీకు చేతనైతే ఈ ఉప ఎన్నికలు రద్దు చేసి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిపి అప్పుడు మీ టీడీపీ పార్టీ గెలిస్తే నేను పాడేరు నియోజకవర్గంలో నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను ఓడిపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా అని విశ్వేశ్వర రాజు సవాల్ చేశారు,

ఇన్ని దారుణాలు జరుగుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రభుత్వం వెనుకేసుకుని ఇష్టారాజ్యంగా పరిపాలిస్తున్నారు, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత గల స్థానంలో ఉన్న కమిషన్ ఇంతా దిగజారుడికి పాల్పడుతున్నారన్నారు,

బిఈ జడ్పీటీసీ ఉప ఎన్నికలు వెంటనే రద్దు చేసి ప్రజాస్వామ్యబద్ధంగా కేంద్ర బలగాల అధ్వర్యంలో తిరిగి ఎన్నికలు జరిపించాలని తెలిపారు.

# శ్రీ గౌతమి స్కూల్ ఆధ్వర్యంలో 50 అడుగుల జాతీయ జెండాతో తిరంగ ర్యాలీ






**ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ వంపూరు గంగులయ్య**

**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు14:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ గౌతమి స్కూల్ ఆధ్వర్యంలో 50 అడుగుల జాతీయ జెండాతో తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జానపద కలలు –సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్.వంపూరు గంగులయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తలారి సింగి నుండి పాడేరు పట్టణ కేంద్రంలోని డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు దేశ భక్తి నినాదాలతో హెూరెత్తించారు. భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ, యువతలో దేశభక్తి ప్రేరణ కలిగించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిఏసి ఛైర్మన్ డాక్టర్. గంగులయ్య మాట్లాడుతూ, "నేటి తరం విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులకు గౌరవం కలిగించేలా, దేశ ఔన్నత్యాన్ని కాపాడేలా చదువుకోవాలి. దేశ హితం కోసం పాటుపడే పౌరులుగా ఎదగాలి" అని పిలుపునిచ్చారు.ర్యాలీలో గౌతమి స్కూల్ ప్రిన్సిపాల్ దాడి వెంకట శివ, జనసేన నాయకుడు ఊలం ఈశ్వర్ రావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. దేశభక్తిని చాటి చెప్పే ఈ ర్యాలీ పాడేరు వాసుల ప్రశంసలు అందుకుంది.

# పులివెందుల మీ జాగీరు కాదు



- సామాన్యుడికి కడుపుమండితే ఈ విజయం వైసీపీకి చెంప పెట్టు
- జగన్‌కు ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్పారు
- పులివెందుల, ఒంటిమెట్ట జెడ్‌పీటిసి ఎన్నికల్లో టిడిపి ఘన విజయం -
- ఆరేటి మహేష్ బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 14 :**తెలుగుదేశం పార్టీ (టిడిపి) పులివెందుల మరియు ఒంటిమెట్ట జెడ్‌పీటిసి ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. 30 ఏళ్ల తర్వాత పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించి నిజమైన ప్రజాస్వా మ్యానికి జీవం పోసారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయ నిర్ణేతలు, ఇది స్పష్టం గా ఈ విజయం చాటింది.జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం ప్రజా విజయాన్ని జీర్ణించుకోలేక అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వ పోకడలు చెల్లవు, డబ్బుల ద్వారా ప్రజలను కొనలేరు. గత వైసీపీ పాలనలో ఎన్నో అరాచకాలు జరిగాయి, ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యింది.పులివెందుల మీ జాగీరు కాదు %-% సామాన్యుడికి కడుపుమండితే పరాభవం ఇలాగే ఉంటుంది. వివేకా హత్యకు ప్రజలు ఈ విధంగా బదులిచ్చారు. ఈ విజయం సుపరిపాలనలో ముందడుగు, ప్రజల సమిష్టి కృషితో సాధ్యమైన ఘన ఫలితం.

ఈ ఎన్నికల్లో పులివెందుల లో ప్రధానంగా 11 మంది అభ్యర్థులు నామినేషన్ ఫైలింగ్ చేశారు. గతంలో ఎదుర్కొన్న హింస, భయం, మోసం వాతావరణంతో పోలిస్తే, ఈసారి ప్రజలు పూర్తి గా స్వేచ్ఛగా ఓటు వేయగలిగారు. ఎన్నిక లలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు టిడిపి తరపున ధన్యవాదాలు.గెలిచిన అభ్యర్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు!

# బీహార్ లో ఏక మొత్తంగా 75 లక్షల ఓట్లను తొలగించడం




- భారత ఎన్నికల కమిషనర్ మా ఓటు జర భద్రం.
- చోరీ కానివ్వకండి ఎస్ ఐ ఆర్ ఆపండి విదసం డిమాండ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం ఆగస్టు 14 :**భారత ఎన్నికల కమిషనర్ మా ఓటు జర భద్రం చోరీ కానివ్వకండి. ఓట్ చోరీ పై ప్రజలకు సమాధానం చెప్పండి , బీహార్ ఓటర్ జాబితా సమగ్ర సవరణ ఆపండి అని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర సమితి కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండు చేసారు ఓట్ చోరీ పై ఈ సి ని నిలేద్దాం ప్రజా స్వామ్యాన్ని కాపాడుకుందాం అంటూ గురువా రం విశాఖ గాంధీ విగ్రహం వద్ద విదస%శీ% నిరసన కార్యక్రమంలో చేపట్టింది జాజి ఓంకార్ అధ్యక్ష తన జరిగిన ఈ కార్య క్రమంలో వెంకట రావు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ%శీ% లో ఆర్టికల్ 326 ద్వారా ఒక మనిషికి ఒకే ఓటు, ఏ ఓటుకైనా ఒకే విలువ ఇచ్చిన నేపధ్యంలో ఇటీవల జరిగిన దేశంలో ఓట్ల చోరీ పై ప్రజలు అప్రమత్తం అయ్యారని, బీహార్ ఎస్ ఐ ఆర్ పై న, కర్నాటక మహాదేవ పుర లో ఓట్ల మాయా జాలం పైన ప్రజల అనుమానాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల సంఘం ప్రశ్నించిన వారినే నిందిస్తుందని విమర్శించారు . బీహార్ లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను గంపగుత్తగా తొలగిం చేందుకే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్)చేస్తుందని. ఇది ఎన్నికల సంఘా నికి రాజ్యాంగం ఇచ్చిన స్వయం నిర్ణాయక హక్కును దుర్వినియోగం చేయడమే అన్నారు ఎస్ ఐ ఆర్ ద్వారా బీహార్ లో ఏక మొత్తంగా 75 లక్షల ఓట్లను తొలగించడంలో జరిగిన అనేక అక్రమాలు , బతికున్న ఓటర్లను చంపేసిన విచిత్ర విన్యాసాలు న్యాయవాదులు సుప్రీంకోర్టు లోనే బయట పెట్టారని గుర్తు చేశారు. బీజేపీ ఈసీనీ నియంత్రిస్తుంది ఆరోపించారు భారతీయ ఓటరు అభీష్టమే ప్రజా స్వామ్యానికి తొలిమెట్టనీ అలాంటి ఓటర్లు హక్కులను ఎస్ ఐ ఆర్ పేరుతో కాల రాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు కర్ణాటక మహాదేవ పురం ఎంపీ నియోజకవర్గం ఓటర్ జాబితాలో వేల సంఖ్యలో బయట పడ్డ నకిలీ ఓటర్లు పై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు ఇసి సమాధానం చెప్పాలని డిమాండు చేసారు

నిరసనలో పాల్గొన్న కార్యకర్త లందరూ ఓటర్ కార్డు చూపిస్తూ ఎన్నికల సంఘమా మా ఓటు జర భద్రం చోరీ కానివ్వకండి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసారు

ఈ కార్యక్రమంలో విదసం నేతలు సోడా దాసి సుధాకర్, గుడివాడ ప్రసాద్,బూల భాస్కరరావు డి నిర్మల, ఫ్రాన్సిస్ ఉత్తరాంధ్ర రాజ్యాంగ హక్కుల నేత బాగం గోపాల్, బనాస అధ్యక్షులు టి శ్రీరామ్ మూర్తి,పట్టా రామప్పారావు నవయాణ బహుజన నేత కొత్త పల్లి వెంకట రమణ, బీమ్ సేన్ వార్ రాజేంద్ర ప్రసాద్, దుర్గారావు,జనార్దన్, ఎస్ ఏ రావు,కొల్లా బత్తుల ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు

# భవిత కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఏ ఎం ఓ






**దుంబ్రిగుడ,పెన్ పవర్,ఆగస్టు 14:**అల్లూరి జిల్లా ఏఎంఓ కె. భాస్కరరావు గురువారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం భవిత కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సమీక్షించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధనపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఇఓ ఒకటి శెట్టి సుందరరావు, ఎం ఇ ఓ రెండు నాగేశ్వరరావు, ఐఇఆర్టి కిరణ్, ఎంఐఎస్ కో -ఆర్డినేటర్ నారాయణ,సీఆర్పిలు నాగేంద్ర, సింహబలుడు,తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాలెం మహిళ డిగ్రీ కళాశాల లో "హర్ ఘర్ తిరంగా"



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 14 :** మండలంలోని మర్రిపాలెంప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో కమిషనరేట్ ఆఫ్ కాలిజియేట్ ఎడ్యుకేషన్ ( సీసీఈ ) వారి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ "ఎస్.ఎస్.ఎస్" అధ్వర్యం లో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ జెండాని చేపట్టి మర్రిపాలెం గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 15 న జరుపుకోనున్న 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాటలు పోటీలు,వక్తృత్వపోటీలు, డ్రాయింగ్ పోటీలు, వ్యాసరచన, పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వికెట్ మహాలక్ష్మి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థునులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న టేకు కలప స్వాధీనం



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 13) :**నర్సీపట్నం అటవీశాఖ రేంజర్ రాజేష్ ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది కోటవురట్ల మండలంలోని ఎండపల్లి గ్రామ సమీపంలో దాడి నిర్వహించారు. ఈ దాడిలో, బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు లక్ష రూపాయల విలువైన టేకు కలపను స్వాధీనం చేసుకున్నారు. అటవీశాఖకు అందిన సమాచారం మేరకు పట్టణానికి దూరంగా ఉన్న దాలింపేట గ్రామంలో కర్రల మిల్లు నడుపుతున్న యజమాని శ్రీరామ్ మూర్తి, గత కొద్ది రోజులుగా బొలెరో వాహనంలో టేకు కలపను రహస్యంగా తరలిస్తున్నారని గుర్తించారు. ఈ సమాచారాన్ని ఆధారంగా సిబ్బంది వాహనాన్ని ఆపి, అందులో ఉన్న టేకు కలపను స్వాధీనం చేసుకుని డిపోకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు రేంజర్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా రేంజర్ రాజేష్ హెచ్చరిస్తూ అక్రమంగా కలపను తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటాం. కర్రల మిల్లులు అనధికారంగా కలప నిల్వ ఉంచితే, ఆ మిల్లుల లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ చేయించుకోవాలి






**యూకో బ్యాంక్ చీఫ్ మేనేజర్ డి వెంకటేశ్వరరావు**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 14:**ప్రతి ఒక్కరూ భవిష్యత్‌లో అనుకోని ప్రమాదాలకు ఎదురైనా తమ కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు వ్యక్తిగత ప్రమాద బీమా ( పిఎంఎస్ బివై), జీవన్ జ్యోతి బీమా (పీఎంజేజేబివై), అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) వంటి పాలసీలు తప్పనిసరిగా చేయించుకోవాలని యూకో బ్యాంక్ విశాఖపట్నం చీఫ్ మేనేజర్ డి. వెంకటేశ్వరరావు అన్నారు.గురువారం మొండి గెడ్డ గ్రామంలో యూకో బ్యాంక్ ఖాతాదారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ పాలసీల వల్ల ఖాతాదారుడికి ఏవైనా అనర్థటనలు జరిగితే నామినీగా ఉన్నవారికి నేరుగా బ్యాంకు ద్వారా బీమా డబ్బులు జమ చేయబడతాయని తెలిపారు. అలాగే, పథకాల ప్రయోజనాలు పొందాలంటే ఖాతాదారుల ఆధార్, మొబైల్ నంబర్ లింకింగ్ తప్పనిసరి అని పేర్కొన్నారు. కొన్ని ఖాతాల్లో వ్యక్తిగత వివరాలు లేని కారణంగా ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ఖాతాల్లో జమ కాకపోవడం జరుగుతుందన్న ఆయన, అన్ని వివరాలను సమర్పించి నమోదు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి యూకో బ్యాంక్ మేనేజర్ పవన్ కుమార్ వైఎస్సార్సీపీ నాయకులు అడపా విష్ణుమూర్తి, మొండి గెడ్డ సర్పంచ్ ప్రియాంక పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం








**జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ**

**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 14:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పాడేరు, %+ఒెౌూ% (తలారిసింగి) స్కూల్ మైదానంలో జరుగనున్న జెండా వందనం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, అన్నారు.ఉదయం 09.00 గంటలకు జిల్లా కలెక్టర్ జెండా వందనం చేసి స్వాతంత్ర దినోత్సవ సందేశం ఇవ్వనున్నారు. ప్రభుత్వం సంక్షేమ, వైద్య ఆరోగ్య, గ్రామ పంచాయతీ, రవాణ, గృహనిర్మాణం, ఎపిఈపిడిసిఎల్, డ్వామా, ప్రత్యేక మైనర్ ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, గిరిజన సహకార సంస్థ, పౌర సర్ఫరాలు, ఇంజనీరింగ్ శాఖల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే శఖటాలు, అలాగే పలుశాఖల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే ఎక్సహిబిషన్ స్టాల్స్ సిద్ధంగా ఉన్నాయన్నారు.

ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ పరిశీలలో సహాయ కలెక్టర్ సాహిత్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# వరదల్లో చిక్కుకున్న 1200 మంది.. మరణించిన వారి సంఖ్య ఎంతంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** కొన్ని రోజులుగా వర్షాలు ముంచెత్తుతున్నాయి. దేశంలోని పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. జమ్మూ–కశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలోని చషోటి గ్రామ సమీపంలో వరదల కారణంగా గురువారం భారీ ప్రాణనష్టం సంభవించిందని జాతీయ మీడియా తెలిపింది. మధ్యాహ్నం సమయంలో మచైల్ మాతాయాత్ర మార్గంలో సంభవించిన భారీ వరదలతో 37 మంది వరకు మరణించారు. వారిలో ఎక్కువ మంది యాత్రికులు ఉన్నట్లు తెలుస్తుంది. 100 మందికి పైగా గాయపడ్డారని ఆ రాష్ట్ర అధికారులు చెప్తున్నారు. అనేక మంది గల్లంతవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సహాయక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్తున్నారు. మృతుల్లో ఎక్కువ మంది మచైల్ మాతా ట్రెక్కింగ్ చేస్తున్న యాత్రికులేనని జమ్మూ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బీఎస్ టుటి తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**మచైల్ మాతా భక్తుల ట్రెకింగ్ ప్రదేశాన్ని తాకిన వరద..**

9,500 అడుగుల ఎత్తైన మచైల్ మాతా ఆలయానికి వెళ్లే మార్గంలో చివరి ప్రదేశం అయిన చోసిటిని భారీ వరద తాకింది. మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంటల మధ్య వందలాది మంది గుమిగూడారు. ఆలయానికి చేరుకునే చివరి 8.5 కిలో మీటర్ల ట్రెక్ గ్రామం నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటికీ సహాయక బృందాలు 65 మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు, భారీ వర్షాలు, వరదలో సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందని అధికారులు చెప్తున్నారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన ‘లంగర్’ ఆకస్మిక వరదలకు గురైంది.

**కొనసాగుతున్న సహాయక చర్యలు..**

జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు, స్థానిక ఎమ్మెల్యే సునీల్ కుమార్ శర్మ ఈ ఘటనపై స్పందించారు. మృతదేహాల వెలికితీత కొనసాగుతుందని, లంగర్, సమీప ప్రాంతంలో 1000 నుంచి 1200 మంది ఉన్నట్లు చెప్తున్నారు. వారంతా వరదల్లో చిక్కుకున్నారని మృతదేహాలు వెలికి తీస్తున్నామని, 96 మందికి భారీగా గాయాలయ్యాయని, వీరిలో 36 మంది పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉందన్నారు. జమ్మూ–కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడి పరిస్థితి గురించి వివరించామని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని మీడియాకు చెప్పారు.

**దేశంలో ఇతర ప్రదేశాలలో భారీ వరద..**

దేశంలో భారీ వర్షపాతం నమోదవుతోంది, ఉత్తరాఖండ్‌లో కొండ ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితం అవుతున్నాయి. కుంభవృష్టి, వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అంతకుముందు, ఉత్తరకాశిలో విధ్వంసం సృష్టించిన కొన్ని రోజుల కొండచరియలు విరిగిపడి చమోలి జిల్లాలోని నందప్రయాగ్‌లో రోడ్లు మూసుకుపోయాయి.

# అడ్డంగా బుక్ అయిన అంబటి.. టీడీపీ ఏం చేస్తుందో?



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి, వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అడ్డంగా బుక్ అయ్యారా? అధికార టీడీపీ కూటమి యాక్షన్ చూస్తుంటే ఆయనకు ఉచ్చు బిగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో అంబటి రాంబాబు తన అధికార ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన ఓ వీడియో తీవ్ర వివాదాస్పదం అవుతోంది. అధికార పార్టీ అంబటి పోస్టు చేసిన వీడియోను పట్టుకుని వైసీపీపై విమర్శల దాడి చేస్తోంది. పులివెందుల ఎన్నికల ఫలితాల్లో వైసీపీ డిపాజిట్ కూడా దక్కించుకోలేదు. అధికార టీడీపీ ఏకపక్షంగా విజయం సాధించింది. అయితే ఈ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని వైసీపీ ఆరోపిస్తోంది. దీనిపై కోర్టులో కూడా సవాల్ చేసింది. మాజీ సీఎం జగన్, కడప ఎంపీ అవినాశ్ రెడ్డి వంటివారు పులివెందులలో అసలు ఎన్నికే జరగలేదని చెబుతూ, టీడీపీ విజయాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేశారన్న అభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎక్కడ పొరపాటు జరిగిందో కానీ, మాజీ మంత్రి అంబటి ఓ పాత వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసి అడ్డంగా బుక్ అయ్యారు అంటున్నారు. ఈ జడ్పీటీసీ ఎన్నికల ఫలితం కోయ ప్రవీణ్ ఐపీఎస్ కు అంకితం అంటూ అంబటి తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియో పోస్టు చేశారు. అందులో ఓ యువకుడు బ్యాలెట్ పత్రాలను పట్టుకుని రిగ్గింగ్ చేస్తున్నట్లు ఉంది. అయితే ఆ వీడియో పులివెందులది కాదని టీడీపీ చెబుతోంది. అసలు ఆ వీడియో ఏపీ ఎన్నికలకు సంబంధించినది కాదని బలమైన వాదన వినిపిస్తోంది. ఏపీలో జడ్పీటీసీ ఎన్నికలకు పింక్ కలర్ లో ఉండే బ్యాలెట్ పత్రాలు వాడతారని, కానీ అంబటి పోస్టు చేసిన వీడియోలు బ్యాలెట్ పత్రాలు పసుపు రంగులో ఉన్నాయని టీడీపీ వాదిస్తోంది. అంతేకాకుండా అంబటి పోస్టు చేసిన వీడియో పశ్చిమబెంగాల్ స్థానిక సంస్థలకు చెందినదిగా టీడీపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ నిర్ధారించింది.

మాజీ మంత్రి అంబటికి ఎక్కడ లభించిందో, పొరపాటు ఎక్కడ జరిగిందో కానీ ముందు వెనుక చూడకుండా వీడియోను పోస్టు చేశారా? అనే చర్చ జరుగుతోంది. అంతేకాకుండా ఏకంగా ఐపీఎస్ అధికారి, డీఐజీ కోయ ప్రవీణ్ ను విమర్శిస్తూ, ఆయనను ట్యాగ్ చేస్తూ వీడియోను పోస్టు చేయడాన్ని ప్రభుత్వం సీరియస్గా పరిగణిస్తోందని అంటున్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని టీడీపీ సమాయుత్తమవుతోందని అంటున్నారు.

# నేను.. నేను అనుకునే వారు కృష్ణాష్టమి రోజున.. ఈ స్టోరీ చదువుకోండి.. మీ జీవితమే మారిపోతుంది..!



**హైదరాబాద్ పెన్ పవర్:** నేను అనే పదాన్ని శ్రీకృష్ణుడు ఎలా వివరించాడు.. నన్ను.. తాను అంటే ఎవరు.. భయం.. క్రోధం అంటే ఏమిటి.. ఆత్మన్... అనే మాటకి అర్దం ఏమిటి. .. నేను అంటే ఎవరు.. శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించిన విషయాన్ని కృష్ణాష్టమి రోజున చదివితే జీవితమే మారిపోతుందని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. ఇప్పుడు ఆ స్టోరీ గురించి తెలుసుకుందాం.. .

నా... భావం పొందటానికి ... నన్ను... ఆశ్రయించి నన్ను గురించిన జ్ఞానాన్ని చింతన చేస్తూ, నా కోసం తపస్సు చేస్తే రాగం, భయం, క్రోధం వంటివి ... నేను... ప్రతికూలంగా ఉండే లక్షణాలు వాటంతట అవే పోతాయి. అప్పుడు ఆ సాధకుడు. లేక భక్తుడు ...నా... తో నిండి... నా యందే నిలిచి ఉంటాడు. కృష్ణుడు చెప్పిన ఈ మాట అర్థం కావాలంటే...నేను... అంటే ఏమిటో తెలియాలి. సంస్కృతంలో ఉన్న ...ఆత్మన్... అనే మాటకి సమానార్థకమైన తెలుగుపదం ... నన్ను... లేదా ...తాను.... ఆత్మన్ అంటే సర్వజీవులలో ప్రాణస్వరూపంగా ఉండే పరమాత్మ అంశ. పరమాత్మ ఒక పెద్ద వెలుగు ముద్ద అయితే, జీవాత్మలు దాని నుండి వెలువడిన చిన్న చిన్న వెలుగు రవ్వలు. ఇవి తిరిగి ఆ పెద్ద వెలుగులో లయం (కలిసి) పోతాయి. .. కాని నశించవు. ఎట్లాగంటే, నీళ్ళలో తేలుతున్న మంచుముక్క నీటి కంటే వేరుగా కనిపిస్తుంది. కానీ... కరిగి పోయాక నీళ్ళలో కలిసిపోతుంది.

కరిగి లయం కావాలంటే ... నేను... అంటే ఏమిటో తెలుసుకోవాలి. నిజానికి ప్రతి మనిషికి ఉన్న అసలు పేరు...నేను..... ఎవరు ఏ పేరుతో, ఏ చుట్టరికంతో పిలిచినా ప్రతివారు తమని తాము ...నేను...అనే చెప్పుకుంటారు. ఎందుకంటే ప్రతిజీవి పరమాత్మ ప్రతిరూపమే కదా! తెలియకుండానే, అప్రయత్నంగా ఆ జ్ఞానం మాటల్లో వ్యక్తమవుతుంటుంది. అంతర్గతంగా నిక్షిప్తమై ఉన్న ఈ జ్ఞానాన్ని గుర్తించటమే చేయవలసిన సాధన. భగవద్గీతలో ఎక్కడెక్కడ ...నేను... అని ఉన్నదో అక్కడక్కడ కృష్ణుడు అనే అర్థం తీసుకోకుండా చదువుతున్న లేదావింటున్న ప్రతివారు .. తను..అనే అర్దం చేసుకుంటే భగవద్గీత అసలు అర్దం ఆచరణయోగ్యంగా దర్శనమిస్తుంది. లేకపోతే చదవటమే కానీ, జీవితానికి అన్వయం చేసుకుని ప్రయోజనం పొందటం అనేది ఉండదు.

నేను....అనే భావం పొందటానికి ఆశ్రయించవలసింది ...నేను.... నే. ....నేను...కి సంబంధించిన జ్ఞానాన్ని పొంది. దానిని గురించే తపస్సు చేయాల్సి ఉంది. తపస్సు అంటే తీవ్రమైన తపన. అనుకున్నది పొందే వరకు విహ్వాలతతో గిలగిలలాడి పోవటం ప్రయోగశాలల్లో అహోరాత్రులు నిద్రాహారాలు మరచిపోయి పరిశోధనల్లో మునిగి పోయిన శాస్త్రవేత్తల కృషి తపస్సే. ప్రపంచం, పరిసరాలు తెలియకుండా చదరంగం మొదలైన ఆటల్లో మునిగిపోయిన వారిదీ తపస్సే. అదే విధంగా ....నేను...గురించి తెలుసుకుని.. దానిని పొందాలని చేసే సాధనే తపస్సు. నేను గురించిన జ్ఞానమే ...ఆత్మజ్ఞానం...

ఈ జ్ఞానసముపార్జన తపస్సులాగా చేస్తుంటే రాగం, భయం, క్రోధం చల్లగా జారుకుంటాయి. రాగం అంటే వ్యక్తులు లేక పదార్థాల ప్రత్యేక స్వభావాలు, పేర్లు. ఆకారాల పట్ల కోరిక గాఢంగా ఉండటం. అకారణంగా విపరీతమైన ఇష్టం. దీనికి రెండో పార్శ్వం... ద్వేషం. ఈ రెండూ కూడా అడుగడుగున అడ్డు తగిలే ప్రతి బంధకాలు . మరొకటి భయం. కావలసినది దొరకదేమో...ఉన్నది పోతుందేమో అన్నభావనే భయానికి కారణం. అంటే.. కోరిక, లోభం అనేవే భయహేతువులు. భయం ఉన్నవారు ఏదీ చేయలేరు. ఈ చేతకానితనం వల్ల కోపం వస్తుంది. ఆ కోపం దీర్ఘకాలికంగా నిలిచి ఉంటే క్రోధంగా పరిణమిస్తుంది. కోపం రావటం మానవ సహజం. వెంటనే మరచి పోవటం ఉత్తముల లక్షణం. దానిని పెంచి పోషించినప్పుడు క్రోధం అవుతుంది. క్రోధం శారీరక, మానసిక ఆరోగ్యాలని హరిస్తుంది. దేని మీద దృష్టి కేంద్రీకరించటం కుదరదు.

రాగం, భయం, క్రోధం ఎట్లా పోతాయి? అందరిలో ఉన్న ...నేను... ని ఆశ్రయించటం. ..నా... లోనూ, ఇతరులోనూ ఉన్న ...నన్ను..(నేనుని) నిరంతరం స్మరిస్తూ ఉండటం వల్ల ...నా... యందు ఉండి, ....నా.... స్థితిలో స్థిరంగా ఉండటం జరుగుతుంది. అంటే స్వంత అభిప్రాయాలని, ఇతరులు గురించి తను ఏర్పరచుకున్న అభిప్రాయాలని అందరిలోనూ అంతర్యామిగా ఉన్న ....నేను....కి సమర్పించటమే.

అందరిలోను ఆత్మస్వరూపంగా ఉన్నది పరమాత్మయే అనే దృష్టితో చూడటం మొదలు పెట్టినప్పుడు ఎవరిపైనా రాగం లేదా ద్వేషం ఉండదు. భయపడటానికి క్రోధం పెంచుకోవటానికి పరాయి వారెవరు లేరు కదా! ఈ రకమైన భావన కలగటానికి తగిన సమర్థత, తపస్సు వల్ల మాత్రమే కలుగుతుంది. తపస్సు అంటే శరీరానికి, మనస్సుకి, మాటకి క్రమశిక్షణ నివ్వటం. ఈ మూడు విధాలైన తపస్సుల గురించి తరువాత వివరంగా చెప్పటం ఉంది. ఈ మూడు విధాలైన తపస్సుల వల్ల జ్ఞానం కలుగుతుంది. ఇక్కడ ...జ్ఞానం..అంటే బాహ్యమైన ఆకారాలు, పేర్లు మొదలైన వాటి మీద మనసు నిలవక లోపల ఉన్న అస్తిత్వంలో మనసు లీనమై ....నేను... గా ఉంటుంది. ఆ స్థితిలో చేసే పనుల వల్ల కర్మ బంధం లేక జీవితం పవిత్రంగా సాగుతుంది.


అందరిలో ఉన్న ...నేను... ని చూడటమంటే అందరూ ఒకే విధంగా చూడలేరు కదా. ఎవరు ఎట్లా చూస్తే అట్లా వారికి ..నేను... ప్రసన్నమవుతానని కృష్ణుడు. అర్జునుడితో చెప్పాడు. ఎవరిని ఎట్లా భావించినా, వారు అవతలి వారిలో ఉన్న...నన్నే... భావిస్తున్నారు, కనుక నా మార్గంలోనే సాగుతున్నట్టే....నన్ను... ఉపాసించేదారులు ఎన్నో ఉన్నాయి. కొంతమంది తమ పనులు సిద్ధించాలని వేరు వేరు దేవతలని ఉపాసిస్తూ ఉంటారు. వాళ్ళు కూడా ఆయా దేవతల రూపాల్లో ...నన్నే... ఉపాసిస్తున్నారు. సృష్టిలో సమస్తమైన జీవుల్లో జీవాత్మ రూపంగా ఉన్న పరమాత్మని గుర్తించమని శిష్యుడైన అర్జునుడికి ఉపదేశించాడు జగద్గురువు. ఇదే నిజమైన వైష్ణవం. అంటే అణువణువునా సర్వవ్యాపి అయిన విష్ణువుని దర్శించి లయం కావటమని అర్జునుడికి శ్రీకృష్ణుడు ఉపదేశించాడాదని పురాణాల ద్వారా తెలుస్తుంది.

# ఫ్యాక్ట్ చెక్: వరద ముంపులో అమరావతి?



**హైదరాబాద్ పెన్ పవర్:** సోషల్ మీడియాలో ఏది నిజమో.. ఏది అబద్ధమో గుర్తించడం కష్టమవుతోంది. ప్రధానంగా రాజకీయ ప్రాముఖ్యత ఉన్న అంశాలను ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాల్సివస్తోంది. కొన్నిసార్లు నిజాలు నిర్ధారించుకున్నా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. ఇక అసలు విషయానికి వస్తే ఏపీలో రాజకీయ ఆధిపత్యం కోసం టీడీపీ, వైసీపీ మధ్య నువ్వా–నేనా అన్నట్లు పోరాటం జరుగుతుంది. ఇందులో సోషల్ మీడియా పాత్ర అత్యధికం. నిత్యం తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేలా ఉభయ పార్టీలు సోషల్ మీడియాలో పోటాపోటీ పోస్టులు పెడుతుంటాయి. ఈ క్రమంలో రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలపై మరోసారి ఫేక్ ప్రచారం జరుగుతోందని టీడీపీ సోషల్ మీడియా ఆరోపిస్తోంది. ఏపీలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం, గురువారం కురిసిన వర్షాలతో పలు చోట్ల వరద పోటెత్తింది. ఇక రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో కూడా భారీ వర్షం కురిసింది. రాజధాని ప్రాంతంలోని కొండవీడు వాగు పొంగి ప్రవహించింది. ఇక పక్కనే ఉన్న విజయవాడలో కూడా బుడమేరు, కృష్ణ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గత ఏడాది బుడమేరు వరదలతో విజయవాడ అతలాకుతలమైంది. ఈ సారి బుడమేర ముంపు లేకపోయినా, కృష్ణ ప్రమాదకరంగా ప్రవహిస్తున్నా ప్రజా జీవితానికి పెద్దగా ఇబ్బంది ఎదురుకాలేదని చెబుతున్నారు. అయితే సోషల్ మీడియాలో మాత్రం దీనికి పూర్తి విరుద్ధమైన ప్రచారం జరుగుతోందని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు రాజధానిపై అపోహలు సృష్టించేందుకు భారీ వర్షాలకు అమరావతి ముంపునకు గురైందని ప్రచారం చేస్తున్నారు. రాజధాని ప్రాంతం మొత్తం నీటితో నిండిపోయిందని పెద్ద ఎత్తున వీడియోలను వైరల్ చేస్తున్నారు. అయితే పులివెందుల ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో అధికార పార్టీ చాలా సమయం వైసీపీ ప్రచారాన్ని గమనించలేదు. అమరావతి ముంపు అన్న వీడియోలు వైరల్ కావడంతో శుక్రవారం మధ్యాహ్నం ప్రభుత్వం స్పందించింది. ఆ వీడియోలను ఫ్యాక్ట్ చెక్ చేసింది. అమరావతి ముంపు అంటూ వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న ప్రచారం ఫేక్ అంటూ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ టీమ్ తేల్చింది. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ప్రచారం చేస్తున్న వీడియోలు పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం కంభంపాడు గ్రామంలోని వాగు దృశ్యాలుగా నిర్ధారించింది. కంభంపాడులో వాగు పొంగి చప్టా పైనుంచి పారితే, ఆ దృశ్యాలను అమరావతి ప్రాంతానికి అంటూ తప్పు దోవ పట్టిస్తున్నట్లు ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ టీం ఎక్స్ లో వెల్లడించారు. కంభంపాడు గ్రామం అమరావతి రాజధానికి 120 కిలోమీటర్ల దూరంలోని ఉంటుందని వివరించింది. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు తప్పుడు ప్రచారం చేసే చట్టపరమైన చర్యలు తప్పవు అంటూ హెచ్చరించింది.

# 2030 నాటికి చందమామపై అణు విద్యుత్ ప్లాంట్..! పనులు ప్రారంభమయ్యాయా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** చంద్రుడిపై మానవ నివాసాలు ఏర్పడే సమయం దగ్గర పడుతున్న వేళ, నిరంతర విద్యుత్ సరఫరా కీలక సవాలుగా మారింది. ఈ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా మరో ఐదేళ్లలో చంద్రుడిపై అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించింది. సౌర విద్యుత్ ద్వారా నిరంతర అవసరాలను తీర్చడం చంద్రునిపై సాధ్యం కాదు. కారణం %–% అక్కడ 14 రోజులు సూర్యకాంతి ఉన్నా, తరువాతి 14 రోజులు చీకటిలోనే గడవాల్సి వస్తుంది. ఈ దీర్ఘ చీకటి రోజుల్లో విద్యుత్ అవసరాలను భర్తీ చేయగల ఏకైక ప్రత్యామ్నాయం అణు విద్యుత్ మాత్రమే. అందుకే నాసా, కేంద్రక విచ్ఛిత్తి ద సూత్రంతో పనిచేసే ప్లాంట్ ప్రణాళికను రూపొందించింది.

**చైనా, రష్యా కూడా రంగంలోకి**

చంద్రుడిపై మానవ మిషన్లకు ఆధారంగా ఉండే ఈ ప్రాజెక్టులో నాసాకు పోటీగా చైనా, రష్యాలు కూడా తమ సొంత అణు విద్యుత్ కేంద్రాలను వచ్చే దశాబ్దంలో నిర్మించాలన్న లక్ష్యాన్ని ప్రకటించాయి. నాసా తొలుత 100 కిలోవాట్ల సామర్థ్యంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. భూమిపై ఈ స్థాయి విద్యుత్‌తో సుమారు 80 ఇళ్ల అవసరాలు తీరుతాయి. తర్వాత దశలవారీగా సామర్థ్యాన్ని పెంచే యోచన ఉంది.

**సాంకేతిక సవాళ్లు**

ప్లాంట్ పరికరాలన్నీ రాకెట్లలో మోయగలంత తేలికగా ఉండాలి.

భారీ బరువులు మోయగల అంతరిక్ష నౌకలను డిజైన్ చేసి, సురక్షితంగా ల్యాండింగ్ చేయాల్సి ఉంటుంది.

చంద్రుడిపై శ్రామికులు లేనందున, వ్యోమగాములే ఇంజినీర్లుగా మారి ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలి.

అధిక వేడిని తగ్గించేందుకు ప్రత్యేక కూలింగ్ సిస్టమ్ అవసరం, అది భూమి నుంచే నియంత్రించాలి.

రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, ఆకస్మిక రిపేర్లు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

**విజయం సాధిస్తే..**

ఈ అణు విద్యుత్ ప్లాంట్ విజయవంతమైతే, చంద్రుడిపై మానవ నివాసాలు నిరంతర విద్యుత్‌తో హాయిగా కొనసాగవచ్చు. వ్యయప్రయాసలతో కూడిన ఈ ప్రాజెక్ట్ అంతరిక్ష పరిశోధనలో కొత్త మైలురాయిగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

### షేక్ హ్యాండ్‌తో డిస్టర్బ్ చేయాలని చూస్తే.. మా ప్రతాపం ఏంటో చూపించాం..

# ఇంగ్లాండ్ చీప్ ట్రిక్స్‌పై వాషింగ్టన్ సుందర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా–ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్టు సీరీస్ పై చర్చ ఇంకా కొనసాగుతూనే ఉంది. హోరాహోరీగా.. రసవత్తరంగా సాగిన సీరీస్ లో నువ్వా నేనా అన్నట్లు పోరాడాయి రెండు జట్లు. భారత్ ను చాలా తక్కువ అంచనా వేసిన ఇంగ్లాండ్.. అంచనాలకు మించిన ఆట చూసి షాక్ కు గురైంది. తేలికగా ఓడించి సీరీస్ సొంతం చేసుకుంటామనే అతి విశ్వాసంపై గట్టి దెబ్బ కొట్టారు ఇండియా ప్లేయర్లు. గెలుస్తామని కలలు కంటున్న సీరీస్ డ్రా అయ్యే సరికి చతికిలపడిపోయారు. అయితే గెలిచేందుకు ఇంగ్లాండ్ ప్లేయర్లు చేసిన చీప్ ట్రిక్స్ పై ఆల్ రౌండర్ వాషింగ్ టన్ సుందర్ చేసిన ఇంట్రెస్టింగ్ కామెంట్స్ వైరల్ గా మారాయి. ఆండర్సన్–టెండూల్కర్ ట్రోఫీ భలే రసవత్తరంగా సాగింది. ఒక మ్యాచ్ గెలిచి ఊపు మీదున్న ఇంగ్లాండ్ కు రెండో మ్యాచ్ లో ఓటమి రుచి చూపించింది ఇండియా. వెంటనే మూడో మ్యాచ్ లో చిత్తు చేసి ఇక సీరీస్ సొంతం చేసుకోవచ్చు అనుకున్న ఇంగ్లండ్ కు.. డ్రా చేసి షాకిచ్చారు ప్లేయర్లు. అయినా గెలుపు మాదే అన్న ధీమాతో ఉన్న ఇంగ్లాండ్ ను చివరి టెస్టులో ఊహించని విధంగా దెబ్బకొట్టి సీరీస్ నే డ్రాగా మలిచింది గిల్ సేన. ఇంతలా పోటా పోటీగా సాగిన సీరీస్ లో ఇంగ్లాండ్ ప్లేయర్లు ఎలాగైనా గెలవాలనే విశ్వప్రయత్నంలో ఏదో ఒక రకంగా డిస్టర్బ్ చేయాలని చూశారు. నాలుగో టెస్టులో సున్నాకే రెండు వికెట్లు పడటంతో టెస్టు మాదే అనుకున్నారు ఇంగ్లండ్ ప్లేయర్లు. కానీ రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అత్యద్భుతమైన ప్రతిభతో ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లారు. ఆటలో నాలుగో రోజు గిల్ (103), రాహుల్ (90) భారీ భాగస్వామ్యం నెలకొల్పగా.. వీరిద్దరూ ఔటైనా జడేజా (107), సుందర్ (101) ఇంగ్లాండ్ బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారి మ్యాచ్ ను డ్రా గా ముగించిన విషయం తెలిసిందే. అయితే వీళ్లను ఈజీగా పడగొట్టగలం అనుకున్న ఇంగ్లాండ్.. ఎంత ప్రయత్నించినా ఔట్ కాకపోవడం.. సెంచరీలకు చేరువై ఇక డ్రా తప్పదని అవతలి వాళ్లకు తెలిసొచ్చేలా చేయడంతో పూర్తిగా ఢీలా పడిపోయార ప్రత్యర్థి జట్టు ప్లేయర్లు. మాంచెస్టర్ టెస్టు ఇక డ్రా తప్పదు అని భావించిన స్టోక్స్.. డ్రా కోసం షేక్ హ్యాండ్ ఇవ్వాలని చూడటం చర్చనీయాంశంగా మారింది. డ్రా చేసుకుందాం అని చెప్పినా మనోళ్లు తగ్గకపోవడంతో ఇంగ్లండ్ ప్లేయర్ బెన్ స్టోక్స్ ఫ్రస్టేషన్ కు గురయ్యాడు. ఎలాగో డ్రా తప్పదు.. ఐదో టెస్టు కోసం బౌలర్లకు రెస్టు ఇద్దామని భావించాడు స్టోక్స్. కానీ జడేజా, సుందర్ అందుకు నిరాకరించడంతో అసహనానికి గురయ్యాడు. షేక్ హ్యాండ్స్ పేరున అటెన్షన్ డైవర్ట్ చేయాలని చూసినట్లు సుందర్ చెప్పాడు. సెంచరీల వైపు దూసుకెళ్తున్న తమ కాన్సంట్రేషన్ దెబ్బ కొట్టాలని చూసినట్లు చెప్పాడు సుందర్. టైమ్ వేస్ట్ టాక్టిక్స్ ప్లే చేసినట్లు దీనిపై విమర్శలు కూడా

వెల్లువెత్తాయి. వాళ్లు మా అటెన్షన్ డైవర్ట్ చేయాలని.. డిస్టర్బ్ చేయాలని చూసి.. చివరికి మా ప్రతాపం చూశారు.. అంటూ మ్యాచ్ కు సంబంధించిన మెమరీస్ ను చెప్పుకొచ్చాడు. అయితే వాళ్లు డ్రా కోసం అడిగినప్పుడు రికార్డు కోసం ప్రయత్నించారుగా అనే ప్రశ్నకు.. అది ఏ గేమ్ లోనైనా ఉంటుందని చెప్పాడు. ఓన్లీ క్రికెట్లోనే కాదు.. ఎక్కడైనా సహజం. ముఖ్యంగా క్రికెట్లో ఎవరైనా ఛాలెంజ్ చేస్తే దానికి గట్టిగా బదులివ్వడం చూస్తుంటామని అన్నాడు. ముందునుంచి తమను చాలా తక్కువ అంచనా వేసి.. ఛాలెంజ్ చేశారని చెప్పాడు. వాళ్ల ఛాలెంజ్ కు రిప్లై గా సెంచరీలు చేసి చూపించామని అన్నాడు. ఒకరకంగా వాళ్ల ఛాలెంజ్ వల్లనే తాము విరుచుకుపడినట్లు చెప్పాడు. బెన్ స్టోక్స్ అతి విశ్వాసం వల్లనే నాలుగో టెస్టు ఇంగ్లడ్ కోల్పోయిందని చెప్పాడు. కొన్ని సార్లు కొందరు చేసే పనితో మనలోని ప్రతిభ తన్నుకుంటూ బయటకు వస్తుందని చెప్పాడు. డిస్టర్బ్ చేయాలని చూస్తే.. వాళ్లనే డిస్టర్బ్ చేసి వచ్చామని.. ఇంగ్లండ్ టూర్ మెమరీస్ పంచుకున్నాడు సుందర్.

# క్రికెట్ ప్రపంచంలో నయా సంచలనం..

### బ్యాటర్ల పాలిట సింహస్వప్నంలా మారిన జేడన్ సీల్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్‌తో జరిగిన మూడో వన్డేలో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. బ్యాటింగ్‌లో షాయ్ హోప్, బౌలింగ్‌లో జేడెన్ సీల్స్ రాణించడంతో 202 రన్స్ భారీ తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది కరేబియన్ జట్టు. ముఖ్యంగా జేడెన్ సీల్స్ సీల్స్ 6 వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించాడు. జేడెన్ సీల్స్ నిప్పులు చెరిగే బంతులకు బెంబెలెత్తిపోయారు పాక్ బ్యాటర్లు. జేడెన్ సీల్స్ చెలరేగడంతో మూడు వన్డేల సిరీస్?ను 2–1 తేడాతో కైవసం చేసుకుంది కరేబియన్ టీమ్. తద్వారా 1991 తర్వాత పాక్‌పై వన్డే సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించింది. ఈ సిరీస్ ఆసాంతం అద్భుతంగా రాణించిన జేడెన్ సీల్స్ (10 వికెట్లు) మ్యాన్ ఆఫ్ ది సిరీస్?గా ఎంపికయ్యాడు. దీంతో ప్రపంచ క్రికెట్లో జేడెన్ సీల్స్ పేరు ఒక్కసారిగా మోరుమోగిపోతుంది. దీంతో క్రికెట్ ప్రియులు ఎవరీ పేస్ గుర్రం అని అతడి గురించి వెతకడం ప్రారంభించారు. 23 ఏళ్ల ట్రినిడాడియన్ బౌలర్ జేడెన్ సీల్స్ 2021లో అంతర్జాతీయ క్రికెట్లోకి ఎంట్రీ ఇచ్చాడు. అరంగ్రేటం చేసి దాదాపు నాలుగేండ్లు అవుతోన్న జేడెన్ సీల్స్ మాత్రం ఈ ఏడాదే వెలుగులోకి వచ్చాడు. ఈ ఏడాది ఫార్మాట్?తో సంబంధం లేకుండా చెలరేగిపోయాడు. టీ20, వన్డే, టెస్ట్ ఏదైనా సరే.. ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు చూపిస్తూ వికెట్లు తీయడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ విండీస్ నయా ఫాస్ట్ బౌలింగ్ సంచలనం 2025లో ఇప్పటి వరకు 8 వన్డేల్లో 18 వికెట్లు.. 21 టెస్టుల్లో 88 వికెట్లు తీశాడు.

బంగ్లాదేశ్?తో జరిగిన టెస్ట్ సిరీస్?లో టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు ఈ పేస్ గుర్రం. ఒక మ్యాచులో 15.5 ఓవర్లలో 10 మెయిడిన్లు వేసి కేవలం?5 రన్స్ మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీసి బ్యాటర్లకు పీడకలాగా మారాడు. ఈ అసాధారణ రికార్డ్ గురించి చర్చ ముగియకముందే.. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లోనూ ఇదే సంచలన ప్రదర్శన రిపీట్ చేశాడు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బ్యాటింగ్ లైనప్ గల ఆసీస్‌పై 3 మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసి క్రికెట్ ప్రియులను ఔరా అనిపించాడు. ఇదిలా ఉండగానే తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లోనూ జేడెన్ సీల్స్ బ్యాటర్లను గడగడలాడించాడు. మూడు మ్యాచుల వన్డే సిరీస్?లో 10 వికెట్లు తీసి సిరీస్ లీడింగ్ వికెట్ టేకార్ గా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు. ముఖ్యంగా పాకిస్థాన్?తో జరిగిన మూడో వన్డేలో జేడన్ సీల్స్ బౌలింగ్ వేరే లెవల్. సీల్స్ చేతి నుంచి మిస్సైల్‌లా దూసుకొచ్చే బంతులకు పాక్ బ్యాటర్లు వద్ద సమాధానమే లేకుండా పోయింది. బంతి టచ్ చేయాలంటేనే వణికిపోయారు పాక్ బ్యాటర్లు. ఈ మ్యాచులో 7.2 ఓవర్లు వేసిన సీల్స్ కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 6 వికెట్లు తీసి పాకిస్తాన్‌ను కుప్పకూల్చాడు. 295 పరుగుల చేధనలో సీల్స్ దెబ్బకు 92 పరుగులకే చాపచుట్టేసింది పాక్. ఈ నేపథ్యంలో త్వరలోనే భారత్?లో పర్యటించనుంది విండీస్ జట్టు. దీంతో టీమిండియా ఫోకస్ అంతా జేడన్ సీల్స్?పై పడింది. బ్యాటర్ల పాలిట సింహాస్వప్నంలా మారిన విండీస్ నయా సంచలనంతో టీమిండియాకు సవాల్ తప్పదు. దీంతో అగ్రశేణి జట్లను గడగడలాడిస్తున్న సీల్స్.. భారత్?కు కొరకరాని కొయ్యగా మారుతాడా..? లేక వరల్డ్ క్లాస్ టీమిండియా బ్యాటర్ల ముందు తేలిపోతాడా అనేది చూడాలి. ఇదే కాకుండా ప్రపంచ క్రికెట్లో సంచలనంగా మారిన జేడన్ సీల్స్.. ఈ ఏడాది చివర్లో జరగనున్న ఐపీఎల్ 2026 మినీ వేలంలో కూడా కోట్లు పలికే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆక్షన్లో సీల్స్ హాట్ కేకులా అమ్ముడుపోవచ్చని.. అతడి కోసం ఫ్రాంచైజ్?లు పోటీ పడొచ్చంటున్నారు.

సాక్షి మాలిక్ యొక్క యూరోపియన్ ఎస్కేప్



# టైగర్ వర్సెస్ రణబీర్: ఫ్యాన్ వార్ పీక్స్



తెలుగు నుంచి తేజ సజ్జా %–%మిరాయ్%–%, హిందీ నుంచి వివేక్ అగ్నిహోత్రి %–%ది బెంగాల్ ఫైల్స్%–% చిత్రాలు విడుదలవుతుండగా, అదే సీజన్ లో టైగర్ ష్రాఫ్ నటించిన %–%భాఘి 4%–% విడుదలకు సిద్ధమవుతోంది. యాక్షన్ థ్రిల్లర్ కేటగిరీలో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇటీవలే విడుదలై అందరినీ షాక్ కి గురి చేసింది. ఈ సినిమాలో హద్దుమీరిన రక్తపాతం, హింసను ప్రజల తట్టుకోలేకపోయారు. యానిమల్ లో ప్రదర్శించిన హింసను మించి పది రెట్లు టైగర్ ష్రాఫ్ సినిమాలో హింస కనిపించిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎటు చూసినా రక్తం ఏరులై పారినట్టు చూపించారు. క్రూరత్వం, రక్తపాతం, హింస ఎంతగా పెరిగితే అంత పెద్ద హిట్టు కొడతామనే భ్రమ ఇటీవల మేకర్స్ లో కనిపిస్తోంది. కన్నడ దర్శకుడు నమ్మ హర్ష కూడా ఇందుకు అతీతుడు కాదు. అతడు భాఘి 4 చిత్రాన్ని విపరీతమైన హింస, రక్తపాతం నేపథ్యంలో భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తీర్చిదిద్దాడు. టీజర్ పై విమర్శలు వెల్లువెత్తాయి. అతడు సినిమా మొత్తం ఇలాంటి హింసాత్మక సన్నివేశాలతో చూపిస్తే, దానిని ఫ్యామిలీ ఆడియెన్ చూడటం చాలా కష్టం. అందుకే సెన్సార్ క్లీన్ గా ఏ సర్టిఫికెట్ ని జారీ చేసింది. అయితే కేవలం ఏ సర్టిఫికెట్ జారీ చేయడం మాత్రమే కాదు, ఈ సినిమా నుంచి అదుపు తప్పిన హింసను తగ్గించకపోతే అది థియేటర్లలో రోతగా ఉంటుందని కూడా విశ్లేషిస్తున్నారు.సోషల్ మీడియాల్లో ప్రస్తుతం భాఘి 4 వర్సెస్ యానిమల్ ఫ్యాన్ వార్ ముదిరి పాకాన పడింది. భాఘి 4లో ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని – యానమిల్ – నుంచి కాపీ కొట్టారని, తీవ్రమైన రక్తపాతం హింసకు సంబంధించిన సన్నివేశాలను ఆ సినిమా నుంచి కాపీ చేసారని రణబీర్ అభిమానులు విమర్శిస్తున్నారు. అయితే యానిమల్ చిత్రంలో చాలా సన్నివేశాల్ని ఇతర సినిమాల నుంచి కాపీ కొట్టారని టైగర్ ష్రాఫ్ అభిమానులు ప్రతిదాడి చేస్తున్నారు. అయితే ఇరు వర్గాల ఫ్యాన్స్ తమ సినిమాలను సమర్థించుకుంటున్నారు. అయితే యానిమల్ చిత్రంలో బలమైన సన్నివేశాలకు అనుగుణంగా మాత్రమే యాక్షన్ ఎపిసోడ్లను పండించడంలో సందీప్ వంగా మాస్టర్ క్రాఫ్ట్ ను అందరూ ప్రశంసించారు. – మార్కో – అనే కన్నడ చిత్రంలోను కథానాయకుడి హింస శ్రుతిమించింది. కానీ లాజిక్ కి అందని ట్విస్టులతో సినిమా రక్తి కట్టించింది.

నికితా దత్తా తన లేటెస్ట్ రెడ్ గౌన్‌తో క్లాసిక్ స్టైల్‌ని ఛేదించింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com